వైఎస్ఆర్
కడప-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

మంగళవారం 10 మార్చి 2026

దేశ నాయకత్వంపై అభ్యంతరకర పోస్టులు పెట్టిన యువతిపై ఎస్పీకి ఫిర్యాదు

మదనపల్లె క్రైమ్, మార్చి 8 ప్రభాతవార్త.

సోషల్ మీడియా వేదికగా దేశ నాయకత్వాన్ని కించపరుస్తూ, సమాజంలో అశాంతిని రేకెత్తించే విధంగా పోస్టులు పెడుతున్న అన్నమయ్య జిల్లా రాయచోటికి చెందిన ఒక యువకుడు పై బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్, పార్టీ నాయకులు ఎల్లంపల్లి ప్రశాంత్‌లు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. వారు సోమవారం బిజెపి కార్యకర్తలతో కలిసి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ధీరజ్ కునిబిల్లి కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం సాయి లోకేష్, ఎల్లంపల్లి ప్రశాంత్‌లు విలేకరులతో మాట్లాడుతూ రాయచోటి పట్టణంలోని సరస్వతి నగర్‌కు చెందిన ఎస్. రిహాన్ అనే యువకుడు గత కొంతకాలంగా సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన కంటెంట్‌ను షేర్ చేస్తున్నాడని ఆరోపించారు. ముఖ్యంగా దేశ నాయకత్వాన్ని అవమానించేలా, ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా అతను చేస్తున్న పోస్టులు తీవ్ర అభ్యంతరంగ ఉన్నాయన్నారు. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి ఎస్పీకి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు బండి ఆనంద్, కోసూరి భవాని, బర్నేపల్లి రవికుమార్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట హిజ్రా స్వాతి ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైమ్, మార్చి 9 ప్రభాతవార్త.

న్యాయం జరగడం లేదంటూ మదనపల్లెకు చెందిన హిజ్రా స్వాతి సోమవారం కలెక్టరేట్ ఎదుట పెట్రోల్ బాటిల్ తో నిరసనకు దిగడం స్థానికంగా కలకలం సృష్టించింది. తనను నమ్మించి కోట్ల రూపాయలు కాజేసిన వ్యక్తులపై చర్య లు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. మదనపల్లెలోని చీకిలగుట్టకు చెందిన స్వాతి అనే హిజ్రా, అదే ప్రాంతానికి చెందిన దంపతులు తన పేరు మీద ఒక కళాశాల నిర్మిస్తా మని, అలాగే భూములు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయిస్తామని నమ్మించి రూ. 2.47 కోట్ల నగదుతో పాటు 600 గ్రాముల బంగారాన్ని తీసుకున్నారన్నారు. మోసపో యానని గ్రహించి గత ఎనిమిది నెలలుగా న్యాయం కోసం పోరాడుతున్న న్యాయం జరగలేదని వాపోయింది. ఈ విషయంపై ఇప్పటికే పలుమార్లు పోలీస్ స్టేషన్‌లో, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందన్నారు.దీంతో విసిగిపోయిన స్వాతి వెంట తెచ్చుకున్న పెట్రోల్ బాటిల్‌తో ఆత్మహత్యకు యత్నించగా, అక్కడే ఉన్న పోలీసులు మరియు తోటి సభ్యులు అడ్డుకున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేసింది.

సబ్సిడీ పథకాలను రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలి

ఉచిత పశు వైద్య శిబిరంను ప్రారంభించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి

చిన్నమండెం మార్చి 09 ప్రభాతవార్త:

ప్రభుత్వము ద్వారా అందించే పథకాలను సద్వినియోగం చేసుకొని రైతు సోదరులు పశుపోషణ ద్వారా ఆర్థికంగా బలపడాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి కోరారు. అన్నమయ్య జిల్లా, చిన్నమండెం మండలం, నడిగడ్డపల్లిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ,పశు సంవర్ధక ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి పాల్గొని ప్రారంభిం చారు. ఉచిత పశు వైద్య శిబిరం ద్వారా రైతు సోదరులకు అందిస్తున్న సేవలతో పాటు పశు ఆరోగ్య సేవ సంచారం వాహనం ద్వారా అందించే సేవలు గురించి మంత్రి రాంప్రసాద్ రెడ్డి కి పశు సంవ ర్ధక శాఖ జిల్లా అధికారి గుణశేఖర్ పిళ్ళై వివరించారు.ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పశువులకు ఐదు రకాల సేవల అందించి పశు సంవర్ధక శాఖ ద్వారా అందించే సంక్షేమ పథకాలు పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.మంత్రి రాంప్ర సాద్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులు పల్లెలకు వచ్చి సేవలు అందించడం ఎప్పుడూ మాడలేదన్నారు.కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా కూడా ప్రతి ఉద్యోగస్తుడు బాధ్య త, చిత్తశుద్ధితో పని చేస్తున్నారన్నారు.ఒక చిన్నమండలం లోనే రోజుకు 20 వేల లీటర్లు పాల సేకరణతో ఎంతో మంది వారి కుటుంబ అవసరాలతో పాటు బిడ్డల చదువులకు ఎంతో గానో ఉప యోగపడుతుందన్నారు. అదే విధంగా బ్యాంకర్లతో కూడా సమావేశం ఏర్పాటు చేసి రైతు సోదరు లకు సబ్సిడీ లోన్లు అందించేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్య క్రమంలో టీడీపీ మండల,గ్రామ నాయకులు,వ్యవసాయ కమిటీ అధికారులు,డైరెక్టర్లు,సిబ్బంది,పశువులు వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ, ట్రాక్టర్ ఢీ

పదిమంది విద్యార్థులకు గాయాలు

బి. కొత్తకోట మార్చి 9 ప్రభాతవార్త ;

బి, కొత్తకోట మండల పరిధిలోఓ ట్రాక్టర్, ఆర్టీసీ బస్సు ఢీకొని పదిమంది విద్యార్థులు గాయపడిన సంఘటన వెలుగు చూసింది. సోమవారం బి. కొత్తకోట నుండి ఆర్టీసీ బస్సు సుమా 150 మంది విద్యార్థులు సొరుపోరపల్లి, నామాల పల్లె, దయ్యాలపల్లి, కొత్త హుడియం మీదు గాడేగానిపల్లికి బయలుదేరింది. కనుమలో వెళ్లే రహదారి వద్ద బి. కొత్తకోట కు చెందిన ఓ ట్రాక్టర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సు ఓ పక్కకు ఒరిగిపోయింది. బస్సులోని విద్యార్థులు భయంతో కేకలు వేయడంతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. స్థానికులు ప్రమాదానికి గురైన పదిమంది విద్యార్థులు తీవ్ర గాయాలు పాలయిన వారిని కోనప్ప తన సొంత కారులో మదనపల్లి ఏరియా ఆసుపత్రి కి చికిత్సల నిమిత్తం తరలించారు. ఆర్టిసి బస్సులో విద్యార్థి స్కూల్, చైతన్య స్కూల్, ప్రభుత్వ స్కూల్, మోడల్ స్కూల్, పీపుల్ ట్రీ స్కూల్ విద్యార్థులు ప్రయాణిస్తున్నారు. ట్రాక్టర్ డ్రైవర్ అతివేగమే అని పిల్లల తండ్రులు బస్సులో ఉన్న ప్రయాణికులు చెప్పుకొచ్చారు. ఆ ట్రాక్టర్ బి.కొత్తకోట నగరపంచాయతి కావడం డ్రైవింగ్ ర్యాస్ చేయడం ప్రమాదస్థలిలో ప్రజలు చెప్పుకొచ్చారు.

ఖరీఫ్ సీజన్‌కు ప్రణాళికలు సిద్ధం

దువ్వూరు, మార్చి 09, ప్రభాతవార్త:

వచ్చే ఖరీఫ్ సీజన్ కు గాను వ్యవసాయంలో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మండల వ్యవసాయ అధికారి అమర్‌నాథ్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కానాల జయచంద్రా రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవ సాయ అధికారి మాట్లాడుతూ రైతులు తమ పేర్లతో రైతు ఫార్మా రిజిస్ట్రేషన్ నెంబర్ తీసుకోవాలన్నారు. మండలంలో 75 శాతం పూర్తయిందని ఇంకా 2682 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉం దన్నారు. అలాగే ప్రస్తుతం శనగలు కొనుగోలు చేస్తున్నామని, జొన్న కొనుగోలు కేంద్రం కూడా ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యానవన శాఖ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ దువ్వూరు మండలం ఆయిల్ ఫామ్ తోటలకు ఎంపిక అయిందని అలాగే పండ్ల తోటల ప్రోత్సాహకానికి కూడా నిధులు వస్తున్నాయని వీటిని వినియోగించుకోవాలన్నారు. ఎంఈఓ రమణయ్య మాట్లాడుతూ మండలంలోని 8 జిల్లా పరిషత్ హైస్కూల్ లలో 278 మంది విద్యార్థులు పదవ తరగతి చదువుతున్నారని, గత ఏడాది 81శాతం ఉత్తీర్ణత సాధించారని ఈ ఏడాది ఈ ఏడాది అంతకు మించి ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రెవెన్యూ శాఖ తరపున రీ సర్వే జరుగుతుందని అలాగే 2027 జనాభా గణన కూడా జరుగుతుందని దీనికి సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మండలంలో 20 రెవెన్యూ గ్రామాలు ఉండగా, 10 రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే పూర్తి అయిందని, ప్రస్తుతం మాసనపల్లె, జిల్లెల్ల గ్రామాల్లో రీ సర్వే జరుగుతుందని అన్నారు. గ్రామీణ నీటి పారుదల శాఖ తరపున ప్రస్తుతం 4 సామూహిక మరుగు దొడ్లు నిర్మిస్తున్నామని అవి త్వరలో పూర్తి అవుతాయని పేర్కొన్నారు. వైద్య శాఖ తరపున మాట్లాడుతూ 14 సంవత్సరాల బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నివారణకు గాను టీకాలు వేస్తున్నామని తెలిపారు. ఈ టీకాలు ప్రైవేట్ గా 4వేల రూపాయలు అవుతుందని ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. అలాగే హౌసింగ్ డీఈ రమేష్ మాట్లాడుతూ మండలానికి 1133 ఇళ్లు కేటాయించారని ఇవి త్వరలో మొదలు పెట్టేందుకు కృషి చేస్తామన్నారు. మండలంలో 123 ఇల్లు పూర్తి కావలసి ఉందని వాటిని సెప్టెంబర్ లోగా పూర్తి చేయాలని అన్నారు. ఉపాధి హామీ అధికారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం ఉపాధి హామీ పథకం కింద వివిధ రకాల రోడ్డు పనులు జరుగుతున్నాయని వీటిని మార్చి 20 లోగా పూర్తి చేయాలన్నారు. అనంతరం ఉపాధి హామీ పథకం వికసిత్ భారత్ కింద మారుతుందని అందువల్ల త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. అలాగే పంచాయతీ రాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మండలంలో ప్రస్తుతం కోటి రూపాయలకు పైగా సీసీ రోడ్ల పనులు జరుగుతున్నాయని, సుగాలితాండాకు 80 లక్షల రూపాయలతో తాళ్ల రోడ్డు పనులు కూడా నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సుబ్బారెడ్డి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

రాయచోటి, మార్చి 9 ప్రభాతవార్త

పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. ఆయన సోమవారం అన్నమయ్య జిల్లా రాయచోటి లోని మంత్రి క్యాం పు కార్యాలయంలో రోగుల సహాయం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.70 లక్షల రూపా యల చెక్కులు 48 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆయన సందర్భంగా మాట్లాడుతూ కూటం ప్రభుత్వం ఏర్పడిన కేవలం 19 నెలల్లోనే రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా రాయచోటి నియోజకవర్గానికి 11 కోట్ల రూపాయలు సీఎం రిలీఫ్ పండ్ మంజూరు చేయడం జరిగిందన్నారు. పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొండంత భరోసానిస్తోందన్నారు.పేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలవెన్నంటి ఉంటుందన్నారు.రాష్ట్ర ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పది కాలాలపాటు ముఖ్యమంత్రిగా ఉండాలని ప్రజలందరూ ఆయనను ఆశీర్వదించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి అండగా నిలుస్తూ కొండంత భరోసానిస్తోందన్నారు. సీఎంఆర్ ఎఫ్ ద్వారా నేడు రాష్ట్రంలో ఎన్నో ప్రాణాలు నిలబెట్టిన ఘనత గౌరవ ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. కుటుంబ పెద్ద అనారోగ్యానికి గురైతే ఆ కుటుంబం అప్పుల వలలో చిక్కుకోకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ఆదుకుంటుందన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాల కాలంలో మరిన్ని సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులందరూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు, లోకేష్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపాలని మంత్రివర్యులు వారిని కోరారు. ఈ కార్యక్రమంలో రాయచోటి మండల టిడిపి అధ్యక్షుడు గండికోట సుధాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ అనుపల్లి రాంప్రసాద్ రెడ్డి, రాయచోటి పట్టణ అధ్యక్షుడు బోనమల్ల ఖాదరవల్లి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గాజుల ఖాదర్బాషా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

చెన్నకేశంపల్లి సహకార సంఘంలో రూ.34 లక్షల నిధుల దుర్వినియోగం:ఇద్దరు అరెస్ట్

బద్వేలు, మార్చి 9, ప్రభాతవార్త :

వైఎస్ఆర్ కడప జిల్లా బద్వేల్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో చెన్నకేశంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సుమారు రూ.34 లక్షల నిధుల దుర్వినియోగం జరిగిన కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం, చెన్నకేశంపల్లి సహకార సంఘంలో 2010-2011 కాలంలో కొందరికి కేటాయించిన గొర్రెల పెంపకం పథకం నిధులను మాజీ అధ్యక్షుడు వంకెల చిన్న పోలిరెడ్డి అప్పటి సంఘ కార్యనిర్వాహక అధికారి చెన్నూరు ఇస్మాయిల్ తదితరులు కలిసి దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. మొదటి విడతలో 25 మందికి రూ.10 లక్షలు మంజూరు కాగా, వారిలో కేవలం ఆరుగురికి మాత్రమే రూ.10 వేల చొప్పున ఇచ్చి మిగిలిన రూ.9.40 లక్షలను స్వాహా చేసినట్లు గుర్తించారు. రెండవ విడతలో 60 మంది కల్పిత సభ్యుల పేరుతో రూ.24 లక్షలు మంజూరు చేయించి, ఆ మొత్తాన్ని ఇతరుల ఖాతాలకు మళ్లించి అదే రోజు తీసుకున్నట్లు విచారణలో బయటపడింది. ఈ విషయంపై చెన్నకేశంపల్లి సహకార సంఘ ప్రస్తుత కార్యనిర్వాహక అధికారి మహేష్ కుమార్ బద్వేల్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో సబ్‌ఇన్స్పెక్టర్ ఆర్.వి. కొండారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాక్షులను విచారించి, సంబంధిత పత్రాలను స్వాధీనం చేసుకున్న అనంతరం నిధుల దుర్వినియోగం జరిగినట్లు నిర్ధారించారు. దీనితో సోమవారం నాడు పై ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో దుర్వినియోగం చేసిన నిధులను ఏమి చేశారనే విషయం, అలాగే ఇందులో ఇంకా ఎవరెవరికి సంబంధం ఉందనే అంశాలపై తదుపరి దర్యాప్తు కొనసాగుతోందన్నారు.

విద్యార్థులు అద్భుతాలు చేయగలరు

డాక్టర్ జయప్రకాష్ నారాయణ

వైవీయూ, మార్చి 09, ప్రభాతవార్త:

మీ కళ్ళ ముందు అద్భుతాలు జరగబోతున్నాయి. మీరు అందమైన లోకంలో బతుకపోతున్నారు. మీ భవిష్యత్తు అద్భుతంగా ఉంటుంది. అయితే దానిలో పాలుపంచుకొనే ధైర్యం ముందుచూపు మీకు ఉండాలంటే కొత్త విషయాలు నేర్చుకుని అవసరాలకు అన్వయించుకునే నేర్చరితనం అలవాటుగా చేసుకోవాలని మారిన పరిస్థితులకు నేర్చుకున్నది అన్వయించుకోవాలని ఫౌండేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర విశ్రాంత ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ ఎన్. జయప్రకాష్ నారాయణ్ అన్నారు. యోగివేమన విశ్వవిద్యాలయం 21వ వ్యవస్థాపక దినోత్సవం, కళాశాల 21వ వార్షికోత్సవం విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని ఏపీజే అబ్దుల్ కలాం సెంట్రల్ గ్రంథాలయ ప్రాంగణంలో సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఫౌండేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర విశ్రాంత ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ ఎన్. జయప్రకాష్ నారాయణ్ హాజరై మాట్లాడుతూ భవిష్యత్తులో మీరు చేయబోయే ఉద్యోగాలలో నూటికి 70 ఉద్యోగాలు ఇంకా సృష్టించడం జరగలేదన్నారు. అది రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్ అనేదేకాకుండా మరేదైనా ఉండవచ్చన్నారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ డా. జయప్రకాష్ నారాయణ్ నడుస్తున్న గ్రంథాలయమని, ఎంతోమందికి ఆయన స్ఫూర్తిప్రదాత అన్నారు. విశ్వవిద్యాలయ క్యాంపస్ కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ టి.శ్రీనివాస్ కళాశాల ప్రగతి నినివేదించారు. ప్రొద్దుటూరు వైవీయూ వైఎస్సార్ ఇంజినీరింగు కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ జి.జయచంద్రారెడ్డి కళాశాల ప్రగతిని వివరించారు. రిజిస్టర్ ప్రొఫెసర్ పద్మ విశ్వవిద్యాలయం పోటీపడి ముందుకు వెళుతోందని ఆ ఫలితాలను వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ పాలక మండళి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి, ఆచార్య చంద్రమతి శంకర్ పాల్గొనగా ఆచార్య ఎన్. ఈశ్వరరెడ్డి సభా సమన్వయం చేశారు. డా.సునీత ముఖ్య అతిథిని సభకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యా పకులు, స్కాలర్లు పాల్గొన్నారు. ఫౌండేషన్ డే కళాశాల ఉత్సవం సందర్భంగా బోధన బోధ నేతల సిబ్బందికి నిర్వహించిన పోటీల్లో విజేతలకు అతిథులు బహుమతి ప్రధానం చేశారు.

హెటిరో కంపెనీలో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు
హెటిరో కంపెనీలో ఉద్యోగాలకు 39 మంది ఎంపిక

రాజంపేట,మార్చి 9 ప్రభాతవార్త

అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో ప్రముఖ ఫార్మా సంస్థ హెటిరో ప్రాంగణ ఎంపికలు నిర్వహించింది. సోమవారం హెటిరో కంపెనీ హెచ్ఆర్ అడవి రాముడు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ క్యాంపస్ నియామకాలను 100 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి స్వర్ణలత తెలిపారు. ఈ నియామకాలు రాత పరీక్ష , మౌఖిక పరీక్ష నిర్వహించి ఎంపిక చేసిన విద్యార్థులను కంపెనీలో ప్రొడక్షన్ విభాగంలో క్వాలిటీ కంట్రోల్ క్వాలిటీ అజ్యూరెన్స్(ఔషధ నాణ్యత నిర్ధారణ) విభాగాలలో పనిచేయుటకు ఉద్యోగాలకు ఎంపిక చేస్తారన్నారు. బి ఫార్మసీ చివరి సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ట్రైనీ,ఉద్యోగ అర్హతలు పై రెండు విభాగాలలో విధులు నిర్వర్తించుటకై ఎంపిక చేయనున్నారని చెప్పారు. ప్రాంగణ ఎంపిక ప్రక్రియ పూర్తయిన తర్వాత 39 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల నియామక అధికారి యు.నరసింహులు, డాక్టర్ సాహితీ పవన్,ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు. క్యాంపస్‌లో ఉద్యోగాలకు అన్నమాచార్య ఫార్మసీ విద్యార్థులు ఎంపికైనందుకు అన్నమాచార్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ కార్యదర్శి డాక్టర్ సి. గంగిరెడ్డి, కోశాధికారి సి.అభిషేక్‌రెడ్డి, వైస్ చైర్మన్ సి.ఎల్లా రెడ్డి, చైర్మన్ డాక్టర్ సి.రామచంద్రరెడ్డి అభినందించారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కారంవేదిక (పీజీఆర్) ఫిర్యాదు పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్

కడప క్రైం, మార్చి 9, ప్రభాతవార్త:

జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ పాల్గొని జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వద్ద ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 156 ఫిర్యాదులు పీజీఆర్ఎస్‌కు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వాటిని పరిశీలించి సంబంధిత పోలీసు అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్దేశిత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నడవలేని వృద్ధులు, దివ్యాంగుల వద్దకే వచ్చి ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించి విచారించి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. నడవలేని వృద్ధులు, దివ్యాంగుల కోసం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వీల్‌ఛైర్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీసు శాఖ ద్వారా పరిష్కారం అయ్యే ప్రతి ఫిర్యాదును ప్రజలు స్వేచ్ఛగా మా దృష్టికి తేవచ్చన్నారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను నిర్దేశిత సమయంలో చట్ట పరిధిలో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు తమ వినతులను విన్నవించుకుంటున్నారు. వాటిపై సంబంధిత పోలీసు అధికారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి సమస్యను చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వం కృషి : మంత్రి మండిపల్లి

చిన్నమండెం మార్చి 09 ప్రభాతవార్త:
మండలంలోని బోరెడ్డిగారిపల్లి లో మంత్రి స్వగృహం నందు జిల్లా నలుమూలల నుండి వచ్చిన అధికారులు ప్రజలతో సోమవారం రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించారు . ఈ సందర్భంగా ప్రజల సమస్యలు,అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి,సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా పలువురు కలిసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కొంతమంది అధికారులు ప్రజలు దుశ్యాలువ పుష్పగుచ్చములతో మంత్రిని సత్కరించినారు.

మంత్రి రాంప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రాయచోటి నూతన మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి

చిన్నమండెం మార్చి 09 ప్రభాతవార్త:
రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని సోమవారం చిన్నమండెం మండలం బోరెడ్డి గారిపల్లెలోని మంత్రి నివాసం నం దు రాయచోటి మున్సి పల్ కమిషనర్గా బాధ్యతలు స్వీకరించిన రమణారెడ్డి మంత్రివర్యులకు పూలబొకే అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ రాయచోటి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

మార్కెట్ యార్డ్ వారి సహకారంతో పశువైద్య శిబిరం

యర్రగుంట్ల మార్చి 9, ప్రభాతవార్త:
యర్రగుంట్ల మార్కెట్ యార్డ్ వారి ఆర్థిక సహకారంతో మండల పరిధిలో గల రంగసాయిపురం నందు సోమవారం పశువైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు పశు వైద్యాధికారి డాక్టర్ మున్నయ్య తెలిపారు. ఈ పశు వైద్య శిబిరాన్ని యాడ్ చైర్మన్ నాగరాజు, వైస్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి చేతులు మీదుగా ప్రారంభించారు. పశువులకు గర్భకోశ వ్యాధులు, సాధారణ చికిత్సలు చేసి మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుమలత, డాక్టర్ మహేశ్వరరెడ్డి, డాక్టర్, సుస్మిత, డాక్టర్. మల్లికార్జున్ రెడ్డి, యార్డు కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, రైతులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బాలింతలకు గర్భిణీ స్త్రీలకు పులిహోర,పెరుగన్నం పంపిణీ

బ్రహ్మంగారిమఠం మార్చి 09, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన ప్రాథమిక వైద్యశాలలో ప్రతి నెల 9వ తారీఖున జరుగు ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్(పిఎంఎస్ఎంఏ) పథకంలో భాగంగా పీహెచ్సీ పరిధిలోని గర్భవతులకు హెల్త్ చెకప్ చేయడం జరుగుతుంది. అందులో భాగంగా పిహెచ్సికి వచ్చు గర్భిణీ స్త్రీలకు బ్రహ్మంగారిమఠం దేవస్థానం మఠాధిపతులు శ్రీ వీరదర్మజ వెంకటాద్రి స్వామి వారి ఆదేశాల మేరకు మఠం నుండి సోమవారం నాడు పులిహోర,పెరుగన్నం పంపిణీ చేయడం జరుగుతుందని మేనేజర్ ఈశ్వరయ్య చారి తెలిపారు.దేవస్థానం సిబ్బంది అలాగే పీహెచ్సీ డాక్టర్ సంపత్ కుమార్ గర్భిణీ స్త్రీలకు పులిహోర పెరుగన్నం వడ్డించడం జరిగింది.మఠం దేవస్థానం వారు ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించడం పై ఇటు స్థానికులు అటు గర్భిణీ స్త్రీలు ప్రశంసలు కురిపిస్తున్నారు. కార్యక్రమంలో మఠం సిబ్బంది వేణు గోపాల్, రాజు, కిరణ్, ఏ ఎన్ ఎంలు ఆశా వర్కర్లు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి పేదలకు ఓ వరం

ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె, మార్చి 9 ప్రభాతవార్త :
సిఎం సహాయనిధి నిరుపేదలకు ఓ వరంలాంటిదని ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలోని 12మంది లబ్దిదారులకు రూ.10లక్షలు సిఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలు అనారోగ్యాలకు గురైనపుడు వైద్య చికిత్సల సమయంలో బిల్లులను ముఖ్యమంత్రి సహాయనిధికి ధరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం ఆ బిల్లులను మంజూరు చేస్తుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సిఎం సహాయనిధి కింద నిరుపేద రోగులను ఆదుకొంటున్నారన్నారు. పేదల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం శాయశక్తులా పనిచేస్తుందన్నారు. తొలుత ఎమ్మెల్యే నివాసం వద్ద ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజాసమస్యలను ప్రజల నుంచి అర్జీల రూపంలో స్వీకరించారు. ప్రజలు విన్నవించిన సమస్యల పరిష్కారానికి ఆయాశాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లిచర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆలయ కమిటీ ఛైర్మెన్ నవీన్‌చౌదరి, మాజీ కౌన్సిలర్లు పులి మహాలక్ష్మి, రాధ జయమ్మ, టిడిపినాయకులు జేసిబి వేణు,ఎర్రబలి వెంకటరమణారెడ్డిలు పాల్గొన్నారు.

హౌస్ హోల్డ్ మ్యాప్ నుంచి కూడా సభ్యులని తొలగించాలి

పోరుమామిళ్ల రూరల్, మార్చి 09 ప్రభాతవార్త:
కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం, ప్రభుత్వ పథకాలను అర్హత ఉన్న ప్రతి పేదవానికి అందించాలనే ఉద్దేశంతో కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగింది. అయినప్పటికీ గత వైసిపి ప్రభుత్వం హయాంలో వాలంటీర్ల ద్వారా ఏర్పాటుచేసిన హౌస్ హోల్డింగ్ మ్యాప్ అదేవిధంగా ఉండి కేవలం రేషన్ కార్డులు మాత్రమే జారీ అయ్యాయి తప్ప, ఆన్లైన్లో గత ప్రభుత్వ డేటా అలాగే చూపిస్తూ ఉండటం వల్ల కొత్త కార్డులు వచ్చిన ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందని, దీనిపై వెంటనే ప్రభుత్వం స్పందించి అర్హత ఉన్న ప్రతి ఒక్కనికి ప్రభుత్వ పథకాలు అందేలా చేయాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి, పోరుమామిళ్ల మండల అధ్యక్షులు అన్వర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన పోరుమామిళ్ల మండల తహసిల్దార్ కార్యాలయంలో, తహసీల్దారు దస్తగిరి వినతిపత్రం ఇచ్చి గత ప్రభుత్వ హయాంలో హౌస్ హోల్డింగ్ మ్యాప్ ద్వారా ఆ ఇంటిలో ఎంతమంది ఉన్నారు. వారిలో ఎవరైనా ఉద్యోగస్తులు ఉన్నారా, నాలుగు చక్రాల వాహనం ఉందా అని గుర్తించి అలా ఉన్న యెడల లబ్ధిదారులకు వస్తున్నటువంటి ప్రభుత్వ పథకాలను తొలగించి అర్హులైన వారికి మాత్రమే ప్రభుత్వ పథకాలను ఇస్తూ వచ్చారు. నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ కార్డులను జారీ చేశారే తప్ప, ఆన్లైన్లో ఉన్న హౌస్ హోల్డ్ మ్యాప్ అదేవిధంగా ఉండడం వల్ల గత డేటాని నేటికి చూపిస్తూ వివాహమై ఉన్న అ న్నదమ్ములు, కూతురు కోడలు లేదా ఉద్యోగస్తులుగా ఉండి విడిపోయి ఉన్న, ఇంటి నుంచి లేదా రేషన్ కార్డు

నుంచి విడిపోయి ఉన్న హౌస్ హోల్డ్ మ్యాప్ మాత్రం పాత డేటానే చూపిస్తూ ఉండడం కారణంగా, అర్హత ఉన్న వ్యక్తులకు ఎలాంటి ప్రభుత్వ పథకము ఇప్పటికీ అందదని లబ్ధిదారులు వాపోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి అనేక సమస్యలు ఉన్నాయి కనుక వాటిపై శ్రద్ధ చూపి, ఈ అంశంపై ప్రభుత్వం వెంటనే స్పందించి గత డేటాను పూర్తిగా తొలగించి కొత్తగా ఇచ్చిన రేషన్ కార్డుల ప్రకారం డేటాను పునరుద్ధరించి కేవలం ఆ రేషన్ కార్డులో ఉన్న వారికి మాత్రమే హౌస్ హోల్డ్ మ్యాపింగ్ చేసి అర్హత ఉన్న ప్రతి పేదవానికి ప్రభుత్వం ఇచ్చే అన్ని ప్రభుత్వ పథకాలను, ఎలాంటి ఇబ్బంది లేకుండా అందించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముజాహిద్, ఫయాజ్ ,మొహమ్మద్ భాష తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లపై అవగాహన సదస్సు

కడప, మార్చి 09 ప్రభాతవార్త:
కె ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాల (ఎ) నందు ఆహార భద్రత, ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఒక సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఆహార భద్రత అధికారి డాక్టర్ ఎం. హరిత మరియు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ బి. గీతావాణి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎం. హరిత మాట్లాడుతూ, మన ఆరోగ్యం మనం తీసుకునే ఆహారంపై ఆధారపడి ఉంటుంది కాబట్టి సురక్షితమైన, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం చాలా అవసరం. ఆహారం తయారు చేయడం మరియు తీసుకునే సమయంలో పరిశుభ్రతను పాటించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. కల్తీ ఆహారం మరియు స్వచ్ఛతగా లేని కారణంగా అనేక రకాల వ్యాధులు వస్తాయని ఆమె వివరించారు. నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వినియోగించడం, సురక్షితంగా నిల్వ చేయడం మరియు ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లను అలవర్చుకోవాలని ఆమె సూచించారు. బి. గీతావాణి , విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ మాట్లాడుతూ, ఆహార పదార్థాల్లో కల్తీని నివారించడం మరియు ప్రజలకు సురక్షితమైన ఆహారం అందేలా ప్రభుత్వం వివిధ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజలు సమతుల్య ఆహారం తీసుకోవడం, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అనుసరించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని , ఆహారం తయారు చేసే ముందు మరియు తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడగాలి. వంటగది మరియు వంట పాత్రలను శుభ్రంగా ఉంచాలి. పచ్చి ఆహారం మరియు వండిన ఆహారాన్ని వేర్వేరుగా ఉంచాలి. శుద్ధమైన నీటిని మాత్రమే వంటకు ఉపయోగించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ ఎన్ ప్రసాద్, కళశాల హెల్త్ వెల్నెస్ క్లబ్ కన్వీనర్ శ్రీమతి కె.నివేదిత విద్యార్థులు పాల్గొన్నారు.

108 కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసమే జోనల్ సమావేశాలు

ఏపీ 108 కాంట్రాక్టు ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ కుమార్

ప్రొద్దుటూరు మార్చి 9 ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్ లోడింగ్ 108 కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసమే జోనల్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ 108 కాంట్రాక్టు ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్ కుమార్ తెలిపారు. సోమవారం పట్టణంలోని జమ్మలమడుగు రోడ్డు లో వున్న గోల్డెన్ పార్కు నందు సిఐటియు అనుబంధ ఆంధ్రప్రదేశ్ 108 కాంట్రాక్టు ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాయలసీమ జోనల్ ఉద్యోగుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం, భవ్య కంపెనీ, 108 ఉద్యోగులు సమన్వయంతో పనిచేస్తేనే సమర్థవంతంగా విధులు నిర్వహించవచ్చని వివరించారు. 108 ఉద్యోగుల ప్రాథమిక విధి అత్యవసర లేదా ప్రాణాపాయ స్థితిలో వున్నవారి ప్రాణాలు కాపాడమేనని, ఇందుకోసం సిబ్బంది 2 షిఫ్ట్ లలో పని చేస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో ఉద్యోగుల న్యాయపరమైన సమస్యలు, ఇంక్రిమెంట్లు, ఈఎస్ఐ, పీఎఫ్, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెంచిన 4000 రూపాయల జీతాలు అందుతున్నాయా, అధికారుల ఒత్తిడి, కాంట్రాక్టు ఉద్యోగుల అపోహలు తెలుసుకుని వాటికి సంబంధించి భవ్య కంపెనీ వారికి సూచనలు చేయడం, అవసరమైన పక్షంలో ప్రభుత్వానికి నివేదిక అందించి ఉద్యోగులకు న్యాయం జరిగేలా చూస్తామని వివరించారు. ఈ ప్రభుత్వ హయాంలో 108 సిబ్బంది రెస్పాన్స్ టైం 20 నుండి 18 నిమిషాలకు తగ్గడం ఈఎంటి పైలట్, ఎమర్జెన్సీ టెక్నీషియన్ ల సమిష్టి కృషికి నిదర్శనమని తెలిపారు. గత వైసీపీ

ప్రభుత్వం విస్మరించిన జీఓను కూటమి ప్రభుత్వం తెచ్చిందని, దీని ద్వారా ఉద్యోగుల అలవెన్సులు అందుతాయని తెలిపారు. ప్రభుత్వం నుండి అందే అలవెన్సులు సిబ్బంది అందేలా చూడటంతో పాటు, జాబ్ సెక్యూరిటీ విషయంలో కూడా ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ 108 కాంట్రాక్టు ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహా రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, ట్రెజరర్ శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్ మహేష్, రాయలసీమ జోన్ ఇంచార్జ్ రాజేష్ రెడ్డి, చిత్తూరు జిల్లా అధ్యక్షులు శివ, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్ప రెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రమణ, తిరుపతి జిల్లా అధ్యక్షులు మహేష్ అనంతపురం జిల్లా అధ్యక్షులు నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న వెబ్‌ల్యాండ్ సమస్యలు పరిష్కారం : జిల్లా కలెక్టర్

మదనపల్లె, మార్చి 9 ప్రభాతవార్త :
ఏళ్ళ తరబడి పెండింగ్‌లో ఉన్న వెబ్‌ల్యాండ్ సమస్యలను పరిష్కరించి రైతులకు వన్-బి పత్రాలు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ నిశాంత కుమార్ తెలిపారు. సోమవారం మదనపల్లె జిల్లా కలెక్టరేట్‌లో మదనపల్లె సబ్‌డివిజన్‌లోని 33 వెబ్ ల్యాండ్ వన్-బి, అడంగల్ పత్రాలకు కలెక్టర్ ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల ప్రకారం భూ సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. డివిజన్‌లో అనేక సంవత్సరాలుగా సర్వేనెంబర్ సవరణలు, సర్వేనెంబర్ అడిషన్స్, అండగల్ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయ చుట్టూ తిరుగుతున్న రైతులకు సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. 9మంది రైతులకు వెబ్‌ల్యాండ్ సమస్యలను పరిష్కరించి సంబందిత వన్‌బి పత్రాలను కలెక్టర్ స్వయంగా రైతులకు అందజేశారు. మిగిలిన దరఖాస్తులపై త్వరితగతిన చర్యలు తీసుకొంటామని తెలిపారు. ముఖ్యంగా మదనపల్లె మండలంలోని కోళ్లబైలు, కొత్తవారిపల్లె, వేంపల్లి, సిటిఎం తదితర గ్రామాలకు చెందిన పలు రెవెన్యూ సమస్యలకు సంబంధించి వన్‌బి పత్రాలను కలెక్టర్ అందజేశారు. ఈసందర్భంగా లబ్దిదారులు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

జూదమాడుతున్న వ్యక్తులు అరెస్ట్

బద్వేలు, మార్చి 9, ప్రభాతవార్త
జూదం ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.26,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు వివరాలు తెలియజేస్తూ జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ సూచనల మేరకు, మైదుకూరు ఎస్‌డీపీఓ జి. రాజేంద్ర ప్రసాద్, బద్వేల్ రూరల్ సీఐ ఎన్. కృష్ణయ్య ఆదేశాల ప్రకారం పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా బద్వేల్ నుంచి మైదుకూరు వెళ్లే రహదారి పక్కన నందిపల్లి గ్రామ పొలాల్లో జూదం ఆడుతున్న ఆరుగురిని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.26,000 నగదును స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి బద్వేల్ కోర్టుకు తరలించారు.

సివిల్ సప్లైస్ డీటీపై చర్యలు తీసుకోవాలి

తహశీల్దార్ శివకుమార్కు వినతిపత్రం ఇస్తున్న సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్. వెంకటేష్

పీలేరు, మార్చి 09 ప్రభాతవార్త:
సివిల్ సప్లైస్ డీటీ పై చర్యలు తీసుకోవాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్. వెంకటేష్ కోరారు. సోమవారం తహశీల్దార్ శివకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు పట్టణంలో దేవేంద్ర అనే వ్యక్తి సుమారు 10 టన్నుల రేషన్ బియ్యం. రాగులు అక్రమంగా నిల్వ చేయగా ఈ నెల 6న విజిలెన్స్ అధికారులు సీజ్ చేసిన విషయం విదితమేనన్నారు. కొంత మంది రేషన్ డీలర్లు డీటీ విజయకుమార్రెడ్డి, సహకారంతో దేవేంద్రకు చౌకగా అమ్మేశారని తెలిపారు. ఈ సంఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి డీటీపై చర్యలు తీసుకోవాలని కోరారు.

రోడ్డుపైనే మద్యం అమ్మకాలు

యర్రగుంట్ల మార్చు 9, ప్రభాతవార్త:యర్రగుంట్ల పట్టణంలోని కడప రోడ్డులో బార్ రెస్టారెంట్ ఎదురుగా రోడ్డు పక్కనే గొడుగు కింద సోమవారం మద్యం అమ్మకాలు కొనసాగించడం చర్చనీయాంశంగా మారింది బార్ యజమాని వెలుపల కూడా ఒక కౌంటర్ ఏర్పాటు చేసి మద్యం అమ్ముతుండగా పట్టణంలోని బ్రాందీ షాపు యజమానులు సంఘటితమై బార్ ఎదురుగా మద్యం అమ్మకాలను స్వాగతించడం తో పట్టణ ప్రజలు అవాక్కయ్యారు ఎక్చేంజ్,పోలీసులు చోద్యం చూస్తూ ఉండడం విమర్శలకు దారితీస్తుంది.

కొత్తపేటలో వ్యవసాయ కళాశాల విద్యార్థినుల పీఆర్‌ఏ కార్యక్రమం

ఖాజీపేట, మార్చి 09, ప్రభాతవార్త: కడప జిల్లా ఖాజీపేట మండలం సి.కొత్తపేట గ్రామంలో సోమవారం ఎస్.వి వ్యవసాయ కళాశాల తిరుపతి విద్యార్థినులు పార్టిసిపేటరీ రూరల్ అప్రైసల్ (పీఆర్ఏ) కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలే తమ గ్రామ పరిస్థితులు, సమస్యలు, వనరులపై చర్చించి పరిష్కారాలను కనుగొనే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాట్ సెంటర్ సమన్వయకర్త డాక్టర్ కృష్ణప్రియ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మిరప పంటలో వచ్చే నల్ల తామర పురుగు(త్రిప్స్) నియంత్రణకు నీలిరంగు జిగురు అట్టలను ఎకరాకు 10 నుంచి 20 వరకు ఏర్పాటు చేయాలని రైతులకు సూచించారు. దీంతో పురుగుల ఉధృతి తగ్గుతుందని తెలిపారు. విద్యార్థినులు చదువుతోపాటు గ్రామ స్థాయిలో ప్రత్యక్షంగా వ్యవసాయ అనుభవాన్ని పొందడం ద్వారా రైతుల సమస్యలు, వ్యవసాయ పరిస్థితులపై అవగాహన పెంపొందించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి వ్యవసాయ కళాశాల విద్యార్థినులు పి.సాయి పూజిత, ఎన్.నవిత, జి.శ్రుతి, కె.శ్రావణి, సి.చందన, వి.వైష్ణవి, గ్రామస్తులు, రైతులు హాజరయ్యారు.

గ్రామాల అభివృద్ధి కోసమే విబిజిరామ్‌జి అమలు

జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్

మదనపల్లె, మార్చి 9 ప్రభాతవార్త :
గ్రామాల అభివృద్ధి కోసమే కేంద్ర ప్రభుత్వం విబిజిరామ్‌జి పథకాన్ని అమలు చేసిందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో వికసిత్‌భారత్ జి-రామ్-జి పథకంపై 125రోజుల ఉపాధి హామి గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ వికసిత్ భారత్ జిరామ్‌జి పథకం అమలుతో గ్రామాలు సర్వతో ముఖాభివృద్ధి చెందుతాయన్నారు. ఏప్రిల్ 1నుంచి ఈ పథకం అమల్లో ఉంటుందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఉపాధి పనులను పారదర్శకంగా నిర్వహించడంతో పాటు ఉపాధి వేతనదారులకు 125రోజులు పని కల్పించడం జరుగుతుందన్నారు. రైతులకు వ్యవసాయ పనుల సమయంలో కూలీలు కొరత లేకుండా ఉండేందుకు 60రోజులు ఉపాధి విరామం ప్రకటించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ముఖ్యంగా రోడ్లు, కాలువలు, రైతులకు ఉపయోగపడే అభివృద్ధి పనులు, పండ్లతోట పనులు ఈ కార్యక్రమం ద్వారా చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పథకానికి గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం కల్పించాలని మార్చి నెలాఖరు వరకు గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు డ్వామా ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్‌ఓ మదుసూదన్‌రావు, డ్వామా పీడి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

టమోటా రైతుల సమస్యలను పరిష్కరించండి

కలెక్టర్‌కు బిజెపి నాయకులు విన్నపం

మదనపల్లె, మార్చి 9 ప్రభాతవార్త :
టమోటా రైతుల సమస్యలను పరిష్కరించాలని భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎల్లంపల్లి ప్రశాంత్, పులి నరేంద్రకుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకుల క్రిష్ణమూర్తి, గోపాల్‌రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు బర్నేపల్లి రవికుమార్, డాక్టర్ అజంతుల్లాఖాన్‌లు మాట్లాడుతూ మదనపల్లె, పరిసర ప్రాంతాల్లో టమోటా పంట సాగుచేసే రైతులు చాలా మంది ఉన్నారన్నారు. టమోటా సాగుకోసం ఉపయోగించే మల్చింగ్ పేపర్ డీలర్లు అనధికారికంగా అధిక ధరలకు అమ్ముతున్నారన్నారు. తక్కువ ధరకు లభించాల్సిన కవర్లను అధిక ధరలకు అమ్మడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులు ఎకరా టమోటా సాగు చేయాలంటే లక్ష నుంచి 2లక్షల వరకు ఖర్చు అవుతుందన్నారు. రాష్ట్ర కమిటి పిలుపు మేరకు నీటి కాలుష్యం మీద, రోగాల పట్ల సరైన చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్‌కు విన్నవించడం జరిగిందన్నారు. అదే విధంగా బుగ్గకాలువ నందు పురాతనమైన ఆలయాన్ని కొంతమంది రియల్టర్లు గుడిని ఆక్రమించాలని ప్రయత్నిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు పూల నాగ రాజు, నాయక్ మట్టం కిరణ్, భవాని, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మిల్టీ కోటాలో భూమిని కేటాయించండి

కలెక్టర్‌కు మాజీ ఆర్మీ ఉద్యోగి విన్నపం

మదనపల్లె, మార్చి 9 ప్రభాతవార్త :
మిల్టీ కోటాలో తనకు వ్యవసాయ భూమిని కేటాయించాలని మాజీ ఆర్మీ ఉద్యోగి ఎన్. వెంకటేశ్వర్లు సోమవారం జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్‌కు విన్నవించుకొన్నారు. అన్నమయ్య జిల్లా పీలేరుకు చెందిన మాజీ ఆర్మీ ఉద్యోగి వెంకటేశ్వర్లు 20ఏళ్ళ పాటు దేశ సరిహద్దుల్లో దేశ భద్ర త కోసం ఉద్యోగం చేశానన్నారు. తాను పదవీవిరమణ పొందిన తరువాత జీవనో పాధి కోసం వ్యవసాయభూమిని కేటాయించాలని గతంలో పిజిఆర్ఎస్‌లో కలెక్టర్‌కు అర్జీ సమర్పించానన్నారు. కేవిపల్లె మండలంలో గోరంట్లపల్లె గ్రామం నందు సర్వేనెంబర్ 759లో గయ్యాల భూమి 6.03 ఎకరాల భూమి కలదన్నారు. దేశసేవ చేసి పదవీవిరమణ తరువాత పెన్షన్ కూడా తక్కువ వస్తుండడంతో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. కనుక జిల్లా అధికారులు స్పందించి పై సర్వేనెంబర్‌లో మిల్టీ కోటా కింద 5ఎకరాల భూమి మంజూరు చేయాల్సిందిగా కోరారు.

పిజిఆర్ఎస్ సమస్యల పరిష్కారమే ధ్యేయం

జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్

మదనపల్లె, మార్చి 9 ప్రభాతవార్త :
పిజిఆర్ఎస్‌లో వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. సోమవారం మదనపల్లె కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలపై అర్జీల రూపంలో కలెక్టర్‌కు విన్నవించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కార వేదిక అర్జీలను పెండింగ్ ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పిజిఆర్ఎస్ అర్జీలకు సంబంధించి ఉన్నతాధికారులతో సమీక్ష చేస్తున్నారన్నారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. జిల్లాలో ఎలాంటి అర్జీలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ప్రధానంగా భూ సమస్యలు, తాగునీటి సమస్య, ప్రభుత్వ పథకాలకు సంబంధించి అర్హులైన వారికి మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్‌రావు, మదనపల్లె సబ్‌కలెక్టర్ చల్లా కళ్యాణి, ఏడి సర్వేయర్ భరత్ కుమార్, జిఎస్‌డ్బ్యుఎస్ లక్ష్మీపతి, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌లో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి : తహసిల్దార్ శివకుమార్

పీలేరు, మార్చి 09, ప్రభాతవార్త:
పి జి ఆర్ ఎఫ్ లో వచ్చిన ప్రతి అర్జీని పరిష్కరించాలని తహశీల్దార్ ఎం. శివకుమార్ అన్నారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్లో 16 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల్లో వచ్చిన తప్పులను వెంటనే సరిచేయాలన్నారు. రెవెన్యూ అధికారులు. వీఆర్వోలు. గ్రామ సర్వేయర్లు గ్రామ సచివాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. రైతులను, ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా ఎప్పటి సమస్యలు అప్పుడే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ డీటీ ప్రసాద్, ఆర్య మురగయ్య. వీఆర్వోలు హేమంత్ నాయక్, సిద్ధయ్య, కళ్యాణి, రమణ. ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో ప్రారంభమైన విద్యార్థుల ట్రైనింగ్ క్యాంపు

కడప.మార్చి 09 ప్రభాతవార్త :

డిబిటి స్టార్ కాలేజ్‌లో భాగంగా ప్రభుత్వ పురుషుల కళాశాలలో వివిధ డిగ్రీ కళాశాల విద్యార్థుల కోసం ఐదు రోజుల ట్రైనింగ్ క్యాంప్‌ను ప్రిన్సిపల్ రవికుమార్ ప్రారంభించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ వివిధ సైన్స్ డిపార్ట్మెంట్ల వాళ్ళు సంయుక్తంగా నిర్వహిస్తున్న విద్యార్థి ఆదారిత క్యాంపులు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమానికి స్పీకర్లుగా ప్రభుత్వ కళాశాల పోరుమామిళ్ల ప్రిన్సిపల్ డాక్టర్ సామ్యూల్ డేవిడ్ విచ్చేసి సైన్స్ యొక్క ప్రాముఖ్యత, నిత్య జీవితంలో సైన్సా యొక్క అప్లికేషన్స్, వివిధ రకాల డిస్కోవెరీస్, క్యూరియసిటీ ద్వారా సమస్యల పరిష్కారం వివిధ అంశాలను వివరించారు. డిప్యూటీ కోఆర్డినేటర్ డాక్టర్ వైస్ సావిత్రి సమ్మర్ క్యాంపు కన్వీనర్ డాక్టర్ బి రాజేశ్వరి అధ్యాపకులు నవనీశ్వర్ రెడ్డి హనూక్ రాజశేఖర్ రెడ్డి శివరామ కృష్ణ, అనిత, పాల్గొన్నారు. మధ్యాహ్నం వివిధ రకాల అడ్వాన్స్ ఎక్కువ మెంట్స్ అయినటువంటి ఎలక్ట్రాఫోరెసిస్మె మైక్రోటోమి, పెట్రో ఫోటో మెట్రి వివిధ పని విధానాలను తెలియజేశారు.

ఉద్యాన శాఖ ద్వారా మామిడి ఫ్రూట్ కవర్లు

సిద్ధవటం మార్చి 09 ప్రభాతవార్త :



పెద్దపల్లి రైతు సేవా కేంద్రంలో సోమవారం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మండలంలోని టక్కోలు, వంతాటిపల్లి, యస్. రాజంపేట, పొన్నవోలు, జ్యోతి గ్రామాలలోని మామిడి రైతులకు రాయితీ పైన ఫ్రూట్ కవర్లు పంపిణి చేయడం జరిగింది. మామిడి రైతులు మామిడి పిందె నిమ్మకాయ సైజులో ఉన్నప్పుడు ఫ్రూట్ కవర్లు వాడితే తేనెమంచు పురుగు తామర పురుగు పండు ఈగ వివిధ తెగుళ్ల మరియు పరిమితి మేరకు గాలులు కూడా తట్టుకుని నాణ్యమైన కాయను తయారు చేస్తుంది అని ఉద్యాన అధికారి జయ భరత్ రెడ్డి తెలిపారు. ఈ అవకాశాన్ని మండలం లోని మామిడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు.

ఆక్రమిత భూమిలో కంచె మామిడి చెట్లు తొలగింపు

సిద్ధవటం మార్చి 9 ప్రభాతవార్త :

సిద్ధవటం గ్రామ శివారులో ఉన్న జంగాలపల్లి రెవిన్యూ కమ్మ పాలెం సమీపంలోని శ్రీ వీరాంజనేయ ఆలయం వెనుక వైపున కొంతమంది స్థానికులు ప్రభుత్వ రెవెన్యూ భూమిని ఆక్రమించి మామిడి చెట్టు నాటడంతో తొలగింపు చేపట్టామని సిద్ధవటం మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రమైన సిద్ధవటం తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ జంగాలపల్లె రెవెన్యూ సర్వే నెంబర్ 207 లోని ప్రభుత్వ భూమిని ఆక్రమించి మామిడి మొక్కలు నాటడం పొలం చుట్టూ కంచవేశారని తొలగింపు చర్యలు చేపట్టామని ఆ ప్రాంతంలో ప్రభుత్వ భూమిలో మామిడి మొక్కలు నాటి అన్యాక్రాంతం చేసిన రెవెన్యూ పొలాలలో నాటిన మామిడి చెట్లు పూర్తిగా తొలగింపు చేపడతామని అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలాన్ని అన్యాకాంతం చేస్తే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల ఆర్ ఐ ప్రసాద్ బాబు వీఆర్ఓ కేశవులు రెవెన్యూ సిబ్బంది వీఆర్ఏలు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్‌ను తరలించాలని వినతి

బద్వేల్ అర్బన్ మార్చి 09 ప్రభాతవార్త :

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బద్వేల్ పురపాలక సంఘ పరిధిలో డంపింగ్ యార్డ్ ను ఊరికి దూరంగా తరలించి ప్రజల ప్రాణాలను పర్యావరణాన్ని కాపాడాలని కడప డిఆర్ఓకు సోమవారం వినతి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు ముడియం చిన్ని, వీరనాల శివకుమార్‌లు మాట్లాడుతూ ప్రతిరోజు మున్సిపాలిటీ సిబ్బంది సేకరించి విచ్చలవిడిగా డంపు చేయడం, డంపు చేసిన వ్యర్థాల కుప్పల ద్వారా భరించలేని దుర్వాసన వస్తున్నదంతో, ప్రజల ప్రాణాలను హరిస్తున్న డంపింగ్ యార్డ్‌ను పట్టణానికి దూరంగా తరలించి ప్రజల ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గండి సునీల్ కుమార్ సహాయ కార్యదర్శి ఎస్కె ఆదిల్ పట్టణ ఎస్కె ఫాతిమా నాగేశ్వరి స్నేహలత కడప నగర కార్యదర్శి విజయ్ నగర ఉపాధ్యక్షులు పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

మండల అధికారులకు ఘన సన్మానం

ముద్దనూరు,మార్చి 09 ప్రభాతవార్త:

మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని మహిళా అధికారులు ఎంపీడీవో రాధాకృష్ణ వేణి, ఎక్సైజ్ సీఐ విన్నీలతా, సిడిపిఓ కొండమ్మ, ట్రెజరరీ అధికారిని ప్రమీల, వైద్యురాలు సౌజన్య, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజ్యలక్ష్మి తదితరులను సోమవారం నాడు ఘనంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించి, మహిళలు సమాజానికి చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్లో భద్రపరిచిన 10 ప్రశ్నావళి పత్రాలు

ముద్దనూరు, మార్చి 09 ప్రభాతవార్త:

స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో సోమవారం 2025 26 సంవత్సరం బ్యాచ్‌కు సంబంధించి మార్చి 16వ తేదీన నిర్వహించే పదవ తరగతి ప్రశ్నావళి పత్రాలను విద్యాశాఖ అధికారులు శివ ప్రసాద్ రాజు, టి రామయ్య, ఆధ్వర్యంలో ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డికి అప్పగించి పూర్తి బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు. 10 ప్రశ్నావళి పత్రాలను పోలీసులు స్ట్రాంగ్ రూములో భద్రపరిచి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

అనారోగ్య సమస్యలు భరించలేక వ్యక్తి ఆత్మహత్య

ముద్దనూరు,మార్చి09 ప్రభాతవార్త:

పట్టణ పరిధిలోని డిఎన్ పల్లెకు వెళ్లే రహదారి రైల్వేస్టేషన్ సమీపంలో నివాసం ఉన్న సగినాల భాష 60 గత కొంతకాలంగా అనారోగ్య సమస్య లతో బాధపడుతూ ఐదు సంవత్సరాల క్రితం భా ర్య మృతి చెందడంతో మరింత అనారోగ్య సమస్య లు ఎక్కువ అవ్వడంతో భరించలేక సోమవారం తెల్లవారుజామున ఇంటి ఆవరణలో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని మృతి చెందినట్లు కొడుకు అమీర్ ఫిర్యాదు మేరకు ఎస్సై మధుసూదన్ రెడ్డి ఘటనా స్థలానికి వెళ్లి సంఘటన ప్రదేశాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిర్మితం మృతదేహాన్ని జమ్మలమడుగు ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు పేర్కొ న్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ పథకం ఒక వరం

ప్రొద్దుటూరు, మార్చి 9, ప్రభాతవార్త

పేద ప్రజల ఆరోగ్య అవసరాలకు సీఎం సహాయ నిధి పథకం ఒక వరం లాంటిదని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో నియోజకవర్గానికి సంబంధించి 25 వ విడత 59 మంది లబ్ధిదారులకు 53.00 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో పేద ప్రజల ఆరోగ్య అవసరాలకు సుమారు 10 కోట్ల రూపాయల చెక్కులను పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలిచి మరోసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొండయ్య, కౌన్సిలర్ కమాల్ బాషా, మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ టెండర్లను వినియోగించుకోవాలి

బద్వేలు అర్బన్ ,మార్చి 9, ప్రభాతవార్త

ఏపీఎస్ఆర్టీసీకి చెందిన వ్యాపార సముదాయాల టెండర్లను ఔత్సాహిక వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలని బద్వేల్ డిపో మేనేజర్ కన్యాకుమారి కోరారు. ఈ మేరకు బద్వేల్ డిపో కార్యాలయంలో స్థానిక వ్యాపారస్తులతో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బద్వేల్ డిపో పరిధిలోని బద్వేల్, పోరుమామిళ్ల, కలసపాడు ప్రాంతాల్లో మొత్తం 27 షాపుల కోసం టెండర్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. టెండర్ ఫారమ్‌ల విక్రయం ఫిబ్రవరి 26 నుండి ప్రారంభమైందని, దరఖాస్తుల సమర్పణకు మార్చి 12 సాయంత్రం 5 గంటల వరకు గడువు నిర్ణయించామని చెప్పారు. టెండర్ దరఖాస్తు ఫారమ్ ధర బద్వేల్‌కు రూ.885గా, పోరుమామిళ్ల మరియు కలసపాడు ప్రాంతాలకు రూ.295గా నిర్ణయించినట్లు తెలిపారు. టీ, కాఫీ షాపులు, సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్, వాటర్ కియోస్క్, హాట్ చిప్స్, సమోసా, బుక్స్ అండ్ ఫ్యాన్సీ, టైలర్ షాప్ వంటి వివిధ వ్యాపారాలను నిర్వహించేందుకు ఈ షాపులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. వ్యాపారస్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని వ్యాపార అభివృద్ధి సాధించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్వైజర్ బి.ఎస్. నాయక్, కార్యాలయ హెడ్ క్లర్క్ ఖాదర్బాషా తదితరులు పాల్గొని టెండర్లకు సంబంధించిన వివరాలను వ్యాపారస్తులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, స్థానిక వ్యాపారస్తులు పాల్గొన్నారు.

ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం

మైదుకూరు, మార్చి 09, ప్రభాతవార్త:

మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో కడప రోడ్డు శ్రీరామ్ నగర్ కు చెందిన గూడూరు. గూడ భాషా కుటుంబానికి దూదేకుల కుల సంఘం తరపున బియ్యం ప్యాకెట్, కుటుంబానికి నెలకు సరిపడా సరుకులు అందించారు. కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్నెయ, భాష (తాళ్ల అంగడి), పి. పవన్, గిరి, పి. దస్తగిరి, దస్తగిరి (పెయింట్), రసూల్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన నాయకుడిపై ఎస్పీకి ఫిర్యాదు

మదనపల్లె క్రైమ్, మార్చి 9 ప్రభాతవార్త.

జనసేన నాయకుడు, మైఫోర్స్ సంస్థ నిర్వాహకుడు మహేష్, అతని కుటుంబ సభ్యులపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదులు అందాయి. నగదు బకాయిలు చెల్లించకపోగా, రాజకీయ పలుకుబడితో బెదిరింపులకు పాల్పడుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జరిగిన పోలీస్ గ్రీవెన్స్ కార్యక్రమంలో ఎస్పీకి ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణానికి చెందిన సిద్దిక్ బాషా మహేష్‌కు చెందిన ఎంజీ గ్రాండ్ హోటల్ ప్రారంభోత్సవ సమయంలో ఎలక్ట్రికల్, ఇంటర్నల్ ఫర్నీచర్ పనులు చేయటం జరిగిందన్నారు. ఈ పనులకుగాను లక్షలు బాకీ ఉన్నారన్నారు. బాకీ డబ్బులు అడిగితే.. తిరిగి తనపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామని మహేష్ బెదిరిస్తున్నాడని, దౌర్జన్యానికి పాల్పడుతున్నాడని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. తన రాజకీయ పలుకుబడిని ఉపయోగిస్తూ వేధింపులకు గురిచేస్తున్నాడని, డబ్బు ఇవ్వకుండా దౌర్జన్యం చేస్తున్నారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు.

మద్యం మత్తులో మామ బావమరుదులు వీరంగం

మదనపల్లె క్రైమ్, మార్చి 9 ప్రభాతవార్త.

మద్యం మత్తులో మామ బావమరుదులు ఒకరిపై ఒకరు రాళ్లు, కర్రలతో దాడులు చేసుకున్న సంఘటన పట్టణంలోని రామారావు కాలనీలో సోమవారం మధ్యాహ్నం జరిగింది. ఈ దాడిలో గాయపడిన వారు ఆసుపత్రిలోనూ నానా హంగామా సృష్టించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. రామారావు కాలనీకి చెందిన సీతారాం (37), గోవర్ధన్ (32) లు మామ బావమరుదులు. వారిద్దరూ సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పూటుగా మద్యం సేవించారు. అనంతరం ఇద్దరి మధ్య మాటా మాటా పెరిగి గొడవకు దారితీసింది. మత్తులో ఉన్న ఇద్దరూ విచక్షణ కోల్పోయి పక్కనే ఉన్న రాళ్లు, కర్రలతో ఒకరిపై ఒకరు దాడులకు దిగారు. ఈ గొడవలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న రెండో పట్టణ పోలీసులు అక్కడికి చేరుకుని ఘర్షణను అదుపు చేసి, వారిద్దరిని చికిత్స నిమిత్తం మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో సీతారాం ఒక్కసారిగా రెచ్చిపోయాడు. వైద్య సిబ్బందిపైకి వెళ్తూ, అక్కడ ఉన్న వస్తువులను చిందరవందర చేస్తూ బీభత్సం సృష్టించాడు. అతని ప్రవర్తనను అదుపు చేయడం ఎవరి వల్ల కాకపోవడంతో, వైద్యులు చివరకు అతనికి మత్తుమందు ఇచ్చి శాంతింపజేశారు. సీతారాం పరిస్థితి విషమంగా ఉండటం మెరుగైన వైద్యం కోసం అతడిని తిరుపతి ఆసుపత్రికి తరలించారు. మరో బాధితుడు గోవర్ధన్ ప్రస్తుతం మదనపల్లి ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్ చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

మదనపల్లె క్రైమ్, మార్చి 8 ప్రభాతవార్త.

మదనపల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు దుర్మరణం చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడిన సంఘటన ఆదివారం రాత్రి మదనపల్లిలో చోటు చేసుకుంది. రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ విషాదం చోటుచేసుకుంది. మదనపల్లి తాలూకా సీఐ కళా వెంకటరమణ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లి మండలం వలసపల్లి పంచాయతీ కృష్ణాపురానికి చెందిన సుబ్రహ్మణ్యం కుమారుడు శివప్రసాద్ (28), తన బావమరిది మోహిత్ (6)తో కలిసి బైక్‌పై ఆదివారం రాత్రి కృష్ణాపురం నుంచి వలసపల్లి కాలనీకి బయలుదేరారు. అదే సమయంలో అనంతపురం జిల్లా కదిరికి చెందిన మురళి (35) తన బైక్‌పై పలమనేరు కు బయల్దేరాడు. రెండు వాహనాలు జ్యూస్ ఫ్యాక్టరీ సమీపంలో ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో శివప్రసాద్‌కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. చిన్నారి మోహిత్, మరో బైక్ పై ఉన్న మురళి ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న తాలూకా పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, గాయపడిన వారిని చికిత్స నిమిత్తం మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శివప్రసాద్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

మండల డిప్యూటీ ఎంపిడిఓగా గఫూర్

చౌడేపల్లి, మార్చి 9 ప్రభాతవార్త

మండల డిప్యూటీ ఎంపిడిఓగా గఫూర్ నియమితులయ్యారు. ఈమేరకు ఆయన సోమవారం స్థానిక మండల పరిపాలనా భవనంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న కృష్ణవేణి రామసముద్రం మండలానికి బదిలీ కాగా అక్కడ పనిచేస్తున్న ఆయన ఇక్కడికి నియమితులయ్యారు. ప్రజలకు అందుబాటులో వుండి మండల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని బాధ్యతలు చేపట్టిన గఫూర్ అన్నారు.

డిప్యూటీ ఎంపిడిఓగా కృష్ణ వేణి

రామసముద్రం మార్చి 9 ప్రభాతవార్త

మండల పరిషత్ అభివృద్ధి అధికార కార్యాలయంలో నూతన డిప్యూటీ ఎంపిడిఓగా కృష్ణవేణి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డిప్యూటీ ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తున్న గఫూర్ చౌడేపల్లె మండలానికి బదిలీ కావడంతో, అక్కడ విధులు నిర్వహిస్తూ కృష్ణవేణి బదిలీపై మండలానికి వచ్చారు. ఆమెకు ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు. చౌడేపల్లెకు బదిలీపై వెళుతున్న డిప్యూటీ ఎంపిడిఓ గఫూర్ కు పంచాయతీ సెక్రటరీ లు సచివాలయ సిబ్బంది శాలువ కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ లతీఫ్ ఖాన్, డిప్యూటీ ఎంపిడిఓలు గఫూర్, కృష్ణవేణి పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్యాడ్ లు(అట్టలు) పెన్నులు పంపిణీ

మైదుకూరు, మార్చి 09, ప్రభాతవార్త:

మున్సిపాలిటీ జిల్లా పరిషత్ హైస్కూల్, బాలికల హైస్కూల్, ఉర్దూ హైస్కూల్ నందు మార్చి 2026 జరుగును న్న పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు ప్యాడ్ లు(అట్టలు) పెన్నులు పంపిణీ, దూదేకుల కుల సంఘం సభ్యుల ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో పంపిణీ చేశారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ప్రోత్సహిస్తూ 200 మంది విద్యార్థులకు ఈ సహాయం అందించారు. అనంతరం దుదేకుల సంఘం సభ్యులు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఎటువంటి ఆందోళన లేకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై మంచి మార్కులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దూదేకుల సంఘం ప్రెసిడెంట్ మున్నెయ్య, వైస్ ప్రెసిడెంట్ జి.మస్తాన్, ట్రెజరీ టి.దస్తగిరి, పి.పవన్, పి.దస్తగిరి,పి.గిరి,సి. సిద్దయ్య, నాయబ్ రసూల్, భాష (తాళ్ల అంగడి), టి.సాయి, మున్నెయ్య(కండక్టర్),టి. దస్తగిరి, దూదేకుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వారెవ్వా కోళ్ళ విక్రయానికి భలే గిరాకీ...!

-వేలం పాటలో రూ. 30లక్షలు పలికిన వైనం

దిగువపల్లి(చౌడేపల్లి), మార్చి 9 ప్రభాతవార్త

పంచాయతీ పరిధిలో కోళ్ళ విక్రయానికి జరిగిన వేలం పాట పోటాపోటీగా జరిగింది. గతేడాది కంటే గ్రామ పంచాయతీకి రెట్టింపుకంటే అధికంగా ఆదాయం సమకూరింది. దిగువపల్లి పంచాయతీ పరిధిలో బోయకొండ గంగమ్మ ఆలయం వుండటమే ఇందుకు కారణమని తెలుస్తోంది. సోమవారం దిగువపల్లి స్వర్ణగ్రామ భవనంలో సంవత్సర కాలంపాటు కోళ్ళు విక్రయించుకొనే దుకాణాలకు వేలం పాటను నిర్వహించారు. డిఎల్‌పిఓ నాగరాజ, సర్పంచు సోనీ ఆధ్వర్యంలో జరిగిన పాటలో పంచాయతీకి చెందిన సోమశేఖర్, గణేష్‌ల మధ్య వేలం పాట హోరాహోరీగా సాగింది. చివరకు సోమశేఖర్ రూ. 30లక్షలు హెచ్చుగా పాడి దక్కించుకున్నాడు. గతంలో ఇదే పాట ద్వారా రూ. 12.05లక్షలు రాగా ఈ దఫా అంతకు రెండింతలకు పైగా ఆదాయం సమకూరింది. అదే విధంగా ఐస్‌క్రీమ్‌లు విక్రయించుకునే హక్కును మణికంఠ రూ. 1.60లక్షలు హెచ్చుగా పాడి దక్కించుకొన్నాడు. ఇన్‌ఛార్జ్ ఇఒఆర్డీ మహేష్, కార్యదర్శి పవన్, సచివాలయ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

కడప క్రైం, మార్చి 9, ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు అధికారులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్షా కేంద్రాలు ఆవరణలో బయట వ్యక్తులు లేకుండా చర్యలు తీసుకున్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయించేలా చర్యలు చేపట్టారు. సెంటర్ల వద్ద సీఐలు, ఎస్సైలతో పాటు పోలీసు సిబ్బందిని నియమించి పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. సెంటర్ల వద్ద మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకుండా కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించారు. అలాగే ప్రశ్నాపత్రాల రవాణా భద్రతా పరంగా ప్రత్యేక ఎస్కార్ట్ ఏర్పాటు చేశారు. సెంటర్ల పరిసర ప్రాంతాలలో అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసి ఎలాంటి ఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకున్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు, సంఘటనలు తలెత్తకుండా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని జిల్లా ఎస్పీ సూచించారు.

ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్

కడప క్రైం, మార్చి 4, ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం సి.కె.దిన్నె సీఐ బాలమద్దిలేటి ఊటుకూరు ఆర్టీవో కార్యాలయం వద్ద ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నారు. యూనిఫాం తప్పనిసరిగా ధరించి ఆటో నడపాలన్నారు. డ్రైవింగ్ లైసెన్సు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని డ్రైవరు పక్కన అదనపు సీట్లు పెట్టుకొని ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నారు. మోటారు వాహనాల చట్టం నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పన్నులు సకాలంలో చెల్లించాలి

పీలేరు, మార్చి 08 ప్రభాతవార్త:

మండలంలో ఇంటి, నీటి పన్నులు గడువులోపు వసూలు చేయాలని ఎంపీడీవో జి. శివశంకర్ అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, బిల్లు కలెక్టర్లు, డిజిటల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. మండలంలో రూ. 4,20,00,940 వసూలు చేయాల్సి ఉండగా రూ.2,36,08,600 మాత్రమే వసూలు చేసినట్లు తెలిపారు. 21,020 ఇండ్లు ఉండగా 16,316 ఇళ్లకు మాత్రమే ఇంటి పన్నులు, నీటి పన్నులు చెల్లించారన్నారు. మిగిలినవి మార్చి ఆఖరుకల్లా వసూలు చేయాలన్నారు. 15 గ్రామ పంచాయతీలకు గానూ దొడ్డిపల్లె, మేళ్లచెరువు గ్రామ పంచాయతీల్లో వంద శాతం పూర్తి చేశారని తెలిపారు. మిగిలిన గ్రామ పంచాయతీలలో త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో యుగంధర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

భూముల సేకరణ అమానుషం

తంబళ్లపల్లె మార్చి 9 ప్రభాతవార్త :

తంబల్లపల్లి మండలం కుక్కరాజు పల్లి, రెడ్డి కోట వద్ద ప్రభుత్వం ఎం ఎస్ ఎం ఈ పార్క్ నిర్మాణానికి నిరుపేదల భూములు సేకరణ అమానుషమని సిపిఐ నాయకులు కృష్ణప్ప, సాంబశివలు ఖండించారు. సోమవారం కుక్క రాజు పల్లి దళితవాడలో రైతులతో సిపిఐ నాయకులు సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతుల అభిప్రాయాలు తీసుకోవడం, గ్రామసభలు నిర్వహించడం, రైతుల భూములకు సరైన నష్టపరిహారం మరియు పునరావాసం కల్పించడం తప్పనిసరి. అయితే కుక్క రాజు పల్లి గ్రామంలో ఈ భూ సేకరణ చట్టం నిబంధనలు పాటించకుండా భూ సేకరణకు ప్రయత్నించడం రైతుల హక్కుల ఉల్లంగించడమేనని విమర్శించారు. రైతుల భూములు ఇవ్వడానికి అంగీకరించని పరిస్థితి లో ప్రభుత్వం బలవంతపు భూ సేకరణ ప్రయత్నాలను వెంటనే నిలిపి వేయాలని సిపిఐ డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. భూములను నమ్ముకున్న నిరుపేద రైతులకు ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని సిపిఐ నాయకులు కృష్ణప్ప, సాంబశివలు కోరారు.

ఉచిత విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

పీలేరు మార్చి 09 ప్రభాతవార్త:

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 22 నెలల పాలనలో నాయీ బ్రాహ్మణుల సంక్షేమం అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని ఇందులో భాగంగానే సెలూన్ షాపులకు 150 యూనిట్లు ఉచిత విద్యుత్ ను 200 యూనిట్లకు పెంచుతూ ఆదేశాలు జారీ చేసిందని రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం చెప్పారు. సోమవారం కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం పీలేరు పట్టణంలో లో విస్తృతంగా పర్యటించారు. పీలేరులో సెలూన్ షాపులను సందర్శించి 200 యూనిట్లు ఉచితం విద్యుత్ అమలవుతున్న తీరును పరిశీలించారు. ఈసందర్భంగా విలేకరులతో కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అధోగతిపాలైందని చెప్పారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అప్పుల ఊబిలో చిక్కుకున్న రాష్ట్రాన్ని ప్రగతి వైపు పరుగులు పెట్టిస్తూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతుందని తెలియజేశారు. ఈ నేపథ్యంలోనే కూటమి ప్రభుత్వం నాయీ బ్రాహ్మణుల అభివృద్ధి కి ఆదరణ 3 కింద అధునాతన పరికరాలను త్వరలో అందించనుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో బీసీల రక్షణకు కూటమి ప్రభుత్వం రక్షణ చట్టం తీసుకురానుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు కే రాజన్న, ఏ ఎర్రయ్య, జి వేణుగోపాల్, ఎన్ శ్రీహరి, ఏ శంకర్, విష్ణు, పి సుబ్రహ్మణ్యం, కే శంకర, పి నటరాజ, ఎన్ దినకర, జి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

పెండ్లిమర్రి, మార్చి 9, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలం వెల్లటూరు సమీపంలో సీఐ చల్లని దొర తన సిబ్బందితో సోమవారం ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ రికార్డులు లేని వాహనాల యజమానులకు జరిమానా విధించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలన్నారు. నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్టు ధరించాలన్నారు. వాహనాలకు సంబంధించిన రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలన్నారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం విజయవంతం

కలికిరి, మార్చి 9, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని సీఆర్‌పీఎఫ్ వద్ద సోమవారం సీఆర్‌పీఎఫ్ 87 రైజింగ్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరాన్ని కమాండెంట్ డా.శశికాంత్ సినమల్లి ప్రారంభించారు. ఈ శిబిరంలో సీఆర్‌పీఎఫ్, బీఎస్‌ఎఫ్ కుటుంబ సభ్యులు హాజరై చికిత్సలు చేయించుకున్నారు. శిబిరంలో సీఐ ఏటీ ఆసుపత్రి రైతులు రోగులకు చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 41 మంది రక్తదానం చేయడం జరిగింది. శిబిరంలో 221 మందికి చికిత్సలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగింది. మండలంలోని గ్రామాల నుంచి అధిక సంఖ్యలో రోజులు హాజరుకావడంతో కార్యక్రమం విజయవంతమైంది.

పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

నిమ్మనపల్లె, మార్చి 9 ప్రభాతవార్త :

మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో 6వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ముని వెంకటమ్మ సోమవారం తెలిపారు. విద్యార్థినిలు ఈనెల 12నుంచి ఏప్రిల్ 1వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఎంపికైన విద్యార్థుల జాబితాను ఏప్రిల్ 13న విడుదల చేస్తామని తెలిపారు. పూర్తి వివరాలకు సెల్‌నెంబర్ 9908630858ను సంప్రదించాలని ఆమె కోరారు.

సెమిస్టర్ పరీక్షలలో విద్యార్థులు ప్రతిభ

వేంపల్లె:మార్చి 09 ప్రభాతవార్త

వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ కోర్సులు చదువుతున్న విద్యార్థులు యోగి వేమన విశ్వవిద్యాలయ సెమిస్టర్ ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ నాగేంద్ర తెలిపారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులను ప్రిన్సిపాల్ నాగేంద్ర అభినందించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్ మాట్లాడుతూ మూడవ సంవత్సరం చదువుతున్న లక్ష్మీదేవి, కుసుమ, చందన, ఆయేషా, శైలజ, రెండోవ సంవత్సరం చదువుతున్న భువనేశ్వరి, రేష్మ, చందన, జోష్న, బీబీ సహారా అనే విద్యార్థులు ఉన్నత శ్రేణిలో ప్రతిభ కనబరిచారని తెలిపారు. అనంతరం సెమిస్టర్ పరీక్షలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు కళాశాలలోని సంబంధించిన డిపార్ట్ మెంట్ హెచ్ఓడిలు మెమొంట్ లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ బాలకొండ గంగాధర్, డాక్టర్ సుధాకర్, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ ఓబుల్ రెడ్డి, డాక్టర్ మల్లేశ్వరమ్మ, కిరణ్మయి, షఫీవుద్దీన్, రాజారెడ్డి పాల్గొన్నారు.

అసంపూర్తి భవనాలను పూర్తి చేయండి

వేంపల్లె:మార్చి 09 ప్రభాతవార్త

వేంపల్లెలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో అసంపూర్తిగా నిలిచిపోయిన తరగతి గదులకు చెందిన రెండు భవనాలను పూర్తి చేయాలని టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిధి మీనా ను టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ కలిసి వినతిపత్రం అందజేశారు. దాదాపు రెండు సంవత్సరాల నుండి తరగతి గదులకు సంబంధించిన రెండు భవనాలు అసంపూర్తిగా నిలిచి పోయినట్లు తెలిపారు. తరగతి గదులను పూర్తి చేస్తే విద్యార్థులు చదువు కొనేందుకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. కాబట్టి భవనాలను పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, అల్తాఫ్, బాబు, భాష పాల్గొన్నారు.

చింతకుంటలో సిసి రోడ్డు పనులు మొదలు

దువ్వూరు, మార్చి 09, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చింతకుంట గ్రామపంచాయతీలో సిసి రోడ్డు పనులు జరుగుతున్నట్లు ఏఈ సుబ్రహ్మణ్యం తెలిపారు. గ్రామ పంచాయతీలోని మీర్జా ఖాన్ పల్లె, అంబేద్కర్ నగర్, చింతకుంట గ్రామాల్లో సుమారు 20లక్షలతో సిసి రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో ఈ పనులు చేపడుతున్నామని తెలిపారు. సోమవారం చింతకుంట గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో రోడ్డు పనులను ప్రారంభించినట్లు తెలిపారు ఈ రోడ్డును సుమారు 5 లక్షల రూపాయలతో నిర్మిస్తున్నామన్నారు. మిగతా చోట్ల కూడా పనులు ముమ్మరంగా చేస్తున్నట్లు తెలిపారు.

పెరిగిన గ్యాస్ ధరలు

సామాన్యుడి వంటింట్లో మంటలు

పోరుమామిళ్ల రూరల్, మార్చి 9 ప్రభాతవార్త:

వంటగ్యాస్ ధరల పెంపు సామాన్యుడిపై పెను భారము పెరిగిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వద్దమాను వీర శేఖర్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోరుమామిళ్ల పట్టణంలో వారు మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్న తరుణంలో, కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్‌పై ఒక్కసారిగా 60 రూపాయలు పెంచడం సామాన్య, మధ్య తరగతి ప్రజలకు కోలుకోలేని దెబ్బ. ఇప్పటికే పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలతో సతమతమవుతున్న ప్రజలపై ఈ అదనపు భారం ఖిగోరుచుట్టుపై రోకలిపోటుఖిలా మారిందన్నారు. సామాన్యుడు కనీసం పోషకాహారం కూడా తీసుకోలేని పరిస్థితి నెలకొంటుంది. ప్రభుత్వం అంతర్జాతీయ మార్కెట్లో ధరల పెరుగుదలను సాకుగా చూపుతున్నప్పటికీ, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాయితీలు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలి ఈ సమావేశంలో సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ మండల సహాయ కార్యదర్శి కోడూరుకేశవ, ఏఐటీయూసీ మండల కార్యదర్శి సఫా, సనమాల చెన్నయ్య పాల్గొన్నారు.

విద్యార్థుల జ్ఞాపక శక్తి పెంచేందుకే విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన

సిద్ధవటం, మార్చి 9 ప్రభాతవార్త :

విద్యార్థుల జ్ఞాపకశక్తి పెరుగుదలకు విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన ఎంతో అవసరమని రిటైర్డ్ ఎంఈఓ శంకరయ్య తెలిపారు మండల కేంద్రమైన సిద్ధవటం, దిగువపేట,, శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సోమవారం నిర్వహించిన విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనకు ఆయన ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహ్లాదమైన వాతావరణంలో పాఠశాల ఏర్పాటుచేసి చక్కటి విద్యతో పాటు విద్యార్థులకు నైపుణ్యత పెంచేందుకు విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన ప్రతి ఏటా నిర్వహించి విద్యార్థుల నైపుణ్యత జ్ఞాపకశక్తి పెంచేందుకు కృషి చేస్తున్న కరస్పాండెంట్ వినోద్ సేవలు అద్భుతంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ మండల విద్యాశాఖ అధికారి పాలెం నారాయణ, శంకరయ్య, బండారు రాజగోపాలయ్య కరస్పాండెంట్ వినోద్ విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణి

సుండుపల్లె, మార్చి 09, ప్రభాతవార్త :

మండల పరిధిలోని జిల్లా పరిషద్ పాఠశాల సుండుపల్లెలో 10 వ తరగతి చదువుతున్న 100 మంది విద్యార్థులకు పరీక్షి సామాగ్రిని ఇంచార్జ్ ప్రధానఉపాధ్యాయుడు. నాగార్జున, రిటైర్ లెక్షరర్ సుబ్బరాజు, ప్రభుత్వ డాక్టర్ దిలీప్ గుప్త, ఏంఇఒ2 రవీంద్రనాయక్, ఎస్టియు యూనియన్ లీడర్ రవీంద్రనాథ్ రెడ్డి దేవాలనాయక్ చేతులు మీదుగా దాత రాయవరంలో పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయుడు నంద్యాల. వెంకటసిద్దయ్య ఆయన సతీమణి అందజేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఏంఇఒ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాపరంగా గుణాత్మక విద్యను నైతికవిలువలను అందిస్తూ సమాజానికి మేలుచేసే పనులు చేస్తూ అందరి ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. 25 సంవత్సరాలుగా పాఠశాలలో చదువు చున్న విద్యార్థిని విద్యార్థులకు దాదాపు 6 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందనియు,ప్రస్తుతం పిబ్రవరి నెల జీతం మొత్తం ఈ సంవత్సరం విద్యార్థులకు విద్యాసామాగ్రి ఇవ్వడం జరిగిందనియు, చివరి దాక ఇలానే ఇస్తూ ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమం లో హరి, శంకర్ నాయక్ మొదలగు వారు పాల్గొన్నారు.

గ్యాస్ పెంపుదల ఉపసంహరించుకోవాలి

బద్వేల్ అర్బన్ మార్చి 09 ప్రభాతవార్త :

పట్టణంలో పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని కెవిపిఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు గ్యాస్ సిలిండర్ నెత్తిన పెట్టుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి సాగిలి రాయప్ప మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సిలిండర్ పై 60 రూపాయలు వాణిజ్య సిలిండర్ పై 115 రూపాయలు ధరలు పెంచి పేద ప్రజలపై భారాలు మోపి ప్రజల నడ్డి విరుస్తున్నారు అలాగే ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడులు చేస్తున్నాయి ఊహించినట్లుగానే భారత్ పై ప్రవం పడి మొదటిగా గ్యాస్‌పై ప్రభావం చూపుతుందన్నారు అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులు నేపథ్యంలో చమురు మార్కెటింగ్ సంస్థలు ఎల్పిజి గ్యాస్ సిలిండర్ల ధరను భారీగా పెంచాయి 14.2 కిలోల గృహ వినియోగ ఎల్పిజి గ్యాస్ సిలిండర్ల ధరలను 60 రూపాయలు వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరను 115 రూపాయలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి. కొత్తగా పెరిగిన గ్యాస్ రేటు ధరను శుక్రవారం అర్ధరాత్రి నుంచి అమలులోకి వచ్చాయని కంపెనీలు శనివారం ప్రకటించాయి. దుర్భర పరిస్థితిలో నిత్యవసరాలలో అతి ముఖ్యమైన వంట క్యాష్ రెడ్డి పెంపు సామానులపై బుద్ధి పండగ మారిందన్నారు. గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై అధిక భారాలు మోపడం సిగ్గుచేటు అన్నారు. తక్షణమే 11 నెలలు రెండుసార్లు పెంచిన 110 గ్యాస్ ధరను తగ్గించకపోతే కేంద్రస్య ప్రభుత్వాలకు పుట్టకథలు ఉండవని జనాగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ పట్టణ నాయకులు చలపతి పెంచలయ్య బయమ్మ సునీత పెంచలమ్మ పుల్లమ్మ జూనియర్ అమ్మ తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ పార్కులో అభివృద్ధి పనులకు భూమి పూజ

కడప కార్పొరేషన్ మార్చి 9 ప్రభాతవార్త:

కడప నగరంలోని 25వ డివిజన్‌లోగల నెహ్రూ పార్కులో రూ.75 లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులకు టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర పరిధిలో ప్రజలకు సౌకర్యం, ఆహ్లాదం కలిగించే పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ప్రజల ఆహ్లాదం కోసం సుమారు 20 ఏళ్ల క్రితం నిర్మించిన నెహ్రూ పార్కును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ఈరోజు కీలక అడుగు పడిందన్నారు. ఇందుకుగాను రూ. 75 లక్షల అంచనా వ్యయంతో ఈ పనులు చేపట్టనున్నారన్నారు. ముఖ్యంగా ఈ పార్కులో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వాకింగ్ ట్రాక్‌ను అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించామన్నారు. అలానే పార్కులో మరిన్ని మొక్కలు నాటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని సూచించడంతో పాటు సందర్శకులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పించి నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సూర్యనారాయణరావు, నాయకులు, కార్యకర్తలు, నగర ప్రజలు పాల్గొన్నారు.

ప్రజారోగ్యంపై అశ్రద్ధ వద్దు : వేణుగోపాల్

చౌడేపల్లి, మార్చి 9 ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య పట్ల అశ్రద్ధ వద్దని 104 జిల్లా అధికారి వేణుగోపాల్ అన్నారు. చౌడేపల్లి పరిధిలోని గోసలకురపల్లిలో సేవలందిస్ను 104వాహనాన్ని, ప్రజారోగ్యం పై ఆయన తనిఖీ చేసారు. వాహనం యొక్క పనితీరు, మందులు, పారిశుద్ధ్యం వంటివాటిని పరిశీలించారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో 104లోనే వివిధ వ్యాధులకు సంబంధించిన వైద్య పరీక్షలను నిర్వహిస్తారన్నారు. ప్రజలు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పలు రికార్డులను తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేసారు. మండల వైద్యాధికారి మోనా, డిఇఒ అపర్ణ, ఎంహెచ్‌పి మమత, ఆశా కార్యకర్తలు రాధా, రుక్మిణి, అనిత, దేవరాజ్, తదితరులు పాల్గొన్నారు.

అర్జీదారులు సంతృప్తి చెందేలా
నాణ్యమైన పరిష్కారం చూపండి

కడప,మార్చి 09 ప్రభాతవార్త :

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అందిన అర్జీలకు అధికారులు వారు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సభాభవన్ సమావేశపు మందిరం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డిఆర్వో విశ్వేశ్వర నాయుడు,వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారులు వారి సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీలు సమర్పించడంజరుగుతుందని వారికి నాణ్యమైన, సంతృప్తి స్థాయిలో పరిష్కారం చూపే విషయంలో అధికారులు శ్రద్ధ పెట్టి పని చేయాలన్నారు. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చి నిర్వహిస్తోందని, ఇందుకు అనుగుణంగా అధికారులు పని చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. ఎండార్స్ మెంట్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. జిల్లా అధికారులు వారికి అందిన అర్జీల పరిష్కారానికి సమయం కేటాయించి సమీక్షా చేయాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

క్రీడా విజేతలకు బహుమతుల ప్రధానం

మదనపల్లె క్రైమ్, మార్చి 8 ప్రభాతవార్త.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి నిర్వహించిన క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. సోమవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్, నర్సింగ్ సూపరింటెండెంట్ మంజుల ఆధ్వర్యంలో ఈ బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం రోగుల ఆరోగ్య పరిరక్షణలో బిజీగా ఉండే సిబ్బందికి మానసిక ప్రశాంతత, ఉల్లాసం కలిగించేందుకు ఈ క్రీడలు నిర్వహించినట్లు తెలిపారు. కబడ్డీ, షటిల్, త్రో బాల్, షాట్ పుట్ వంటి శారీరక దారుఢ్య క్రీడలు, మ్యూజికల్ చెయిర్స్, లెమన్ అండ్ స్పూన్, స్పీడ్ వాక్ వంటి సరదా పోటీలు నిర్వహించామన్నారు. ఇందులో విజేతలతో పాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేయడం జరిగిందన్నారు. నిరంతర పని ఒత్తిడిలో ఉండే తమకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చాయని మహిళా సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, నర్సింగ్ సిబ్బంది మరియు ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన జెఎసి చైర్మన్గా వరదయ్య

రాజంపేట,మార్చి 9 ప్రభాతవార్త

రాజంపేట తాలూకా నూతన జేఏసీ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయింది. ఈ కార్యక్రమానికి కడప, అన్నమయ్య జిల్లాల జెఎసి చైర్మన్ లు బి. శ్రీనివాసులు, యన్. వేణుగోపాల్ రెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తాలూకా జెఎసి చైర్మన్‌గా యం.వరదయ్య, కన్వీనర్‌గా టి. విజయ కృష్ణ, కోశాధికారిగా బి. శ్రీనివాస రాజు, కో చైర్మన్‌లుగా టి. వెంకట సుబ్బయ్య, సి. మల్లికార్జున రాజు, ఎ. వెంకటేశ్వర్లు, ఆర్. హరి ప్రసాద్,జి. నాగేంద్ర,ఇ.సి మెంబెర్స్‌గా హరి ప్రసాద్ బాబు, సుభాషిణి, ఈశ్వరయ్య, పిచ్చయ్య, సరళ, కెవిటివి. నాయుడు,సోమ శేఖర్, వాణి ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జెఎసి ఆధ్వర్యంలో రాబోయే కాలంలో ఉద్యమాలు నిర్మించి ఉద్యోగుల హక్కుల కోసం కృషి చేస్తామని తెలిపారు. వెంటనే పిఆర్‌సి ప్రకటించాలని, మెరుగైన హెల్త్ స్కీమ్ ను అమలుచేయాలని, సిపియస్ విధానం రద్దు చేయాలని, డిఏలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాల నాయకులు సుబ్రహ్మణ్యం రాజు, హరి ప్రసాద్, పిచ్చయ్య, సోమశేఖర్, కెవిటివి. నాయుడు, బి. మణి, బి. హర్ష వర్ధన్, విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కార్యక్రమం

లక్కిరెడ్డిపల్లి: మార్చి 09 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని విశ్వ భారతి ఉన్నత పాఠశాలలో సోమవారం ఎస్సై గోల్కొండ శోభ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గోల్కొండ శుభ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గుట్ట చూపెట్టొచ్చు పై అవగాహన కలిగి ఉండాలని, ఎవరైనా మీకు తెలిసిన వ్యక్తులు గాని తెలియని వ్యక్తులు గాని మీతో ఏదో విధంగా మాట్లాడడానికి ప్రయత్నించి ఎక్కడపడితే అక్కడ టచ్ చేస్తే వెంటనే మీరు భయపడకుండా మీ తల్లిదండ్రులకు గానీ, ఉపాధ్యాయులకు గాని, పోలీసులకు గాని సమాచారం అందించాలన్నారు. ఒకవేళ మీకు చెప్పడానికి భయమైనట్లయితే వెంటనే 1098, 112 అనే నంబర్లకు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. ప్రతి ఒక్కరూ మొబైల్ ఫోన్లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకొని శక్తి ఆప్ పై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు తినుబండారాలు ఇస్తే వాటిని తీసుకోకూడదన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ ధీరజ్ రిలీజ్ చేసిన గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై వీడియో ను విద్యార్థులకు చూపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ రఘునాథ రాజు, హెడ్ మాస్టర్ రవీంద్ర, శక్తి టీం పీరమ్మ, సాగర్ రెడ్డి, రామంజులు రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి వారికి పుష్పపల్లకి సేవ

రామసముద్రం మార్చి 9 ప్రభాతవార్త

చెంబకూరు గ్రామంలో వెలిసిన శ్రీ గట్టు వెంకటేశ్వర స్వామి రథోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారికి పుష్పపల్లకి సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

30 మంది ఉద్యోగాలకు ఎంపిక

ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ డైరెక్టర్లు

పీలేరు మార్చి 09 ప్రభాతవార్త:

పట్టణం నాలుగు రోడ్ల కూడలిలోని మార్గదర్శి డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించిన ప్రాంగణపు ఎంపికలో 30 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ నాగార్జునరెడ్డి తెలిపారు. చెన్నైకి చెందిన మాజిక్ బస్ ఫౌండేషన్ సహకారంలో ఫస్ట్ సోర్స్ సంస్థలో ఉద్యోగ అవకాశాల కల్పన లక్ష్యంతో ఇదే కళాశాలలో ప్రాంగణపు ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు ఆయన తెలిపారు. 95 మంది డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు వడపోత పరీక్షకు హాజరవగా 30 మంది ఉద్యోగాలకు అర్హత సాధించారని ఆయన తెలిపారు. ఉద్యోగంలో చేరిన విద్యార్థులకు ఏడాదికి రూ.3 లక్షల వేతనం, ఇతర అలవెన్సులు వర్తిస్తాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చంద్రశేఖర్రెడ్డి, డైరెక్టర్లు లోకేశ్వరరెడ్డి, జనార్ధన్ రెడ్డి, సుధానందరెడ్డి, చంద్రశేఖర్, పాల్గొన్నారు.

అన్నప్రస్దాదను తనిఖీ చేసిన మఠాధిపతి

బ్రహ్మంగారిమఠం మార్చి 03 ప్రభాతవార్త

జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠం నందు నిత్యఅన్నదాన ప్రసాదశాలను సందర్శించి వంటకాలను మఠాధిపతి శ్రీ వీర దర్మజ వెంకటాద్రి స్వామి తనిఖీ చేశారు. సోమవారం మధ్యాహ్నం అన్నప్రసాదానికి వచ్చిన భక్తులను వంటకాలు రుచిగా వున్నాయా లేదా సిబ్బంది ఏమైనా అగౌరవంగా మాట్లాడినారా అని భక్తులను వివరాలు అడిగి తెలుసుకు న్నారు, మఠం సిబ్బందితో మఠాధిపతి మాట్లాడుతూ భక్తుల పైన అమర్యాదగా దురుసుగా మాట్లాడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రతి భక్తుడు బ్రహ్మంగారు జేజినాయన తో సమానం అని వంటశాల ను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.అనంతరం అక్కడ నిత్య అన్నదానానికి సంబంధించిన రసీదులను కూడా స్వామివారు పరిశీలించారు.

టి20 వరల్డ్ కప్ భారత్ విజయకేతనం సంబరాలు

మైదుకూరు, మార్చి 09, ప్రభాతవార్త:

శ్రీ బాలశివ డిగ్రీ కళాశాల ఎన్ సి సి విద్యార్థుల ఆధ్వర్యంలో టి 20 వరల్డ్ కప్ భారత్ విజయకేతనంతో కేక్ కట్ చేసి జాతీయ జెండాలతో సంబరాలు జరిపారు. కోట్లాది భారతీయుల ఆశ ముచ్చటగా మూడోసారి టి20 ప్రపంచ కప్ విశ్వవిజేతగా భారత్,శ్రీ బాలశివ యోగేంద్ర మహారాజు డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో కరస్పాండెంట్ శ్రీ బాలశివ యోగేంద్ర మహారాజ్ స్వామీజీ, ప్రిన్సిపాల్ ఎస్ బి సురేష్ బాబు ,ఎన్ సి సి, భూమిరెడ్డి రవి కళ్యాణ్ ఆధ్వర్యంలో టి20 ప్రపంచ కప్ విజేతగా 2026 నిలిచిన భారత్ టీమిండియా కు అభినందనలు తెలిపారు.

గర్భిణీలు ఆరోగ్య నియమాలు తప్పక పాటించాలి

గర్భిణీలకు పోషకాహార పదార్థాలు అందజేస్తున్న దృశ్యం

పీలేరు మార్చి 09 ప్రభాతవార్త:

ఆరోగ్య పరిక్షలతోనే తల్లిబిడ్డ క్షేమమని అందుకు గర్భిణీలు సూచించిన ఆరోగ్య నియమాలు తప్పనిసరి ఆచరించాలని తలుపుల పి. హెచ్.సి ప్రదాన వైద్యాధికారులు శ్రీగిరీష గర్భిణీలకు విజ్ఞాప్తి చేశారు. సోమవారం పిహెచ్ సి తలపులలో ప్రధానమంత్రి సురక్ష మాతృత్వం అభియాన్ కర్యక్రములో భాగంగా గర్భిణీలకు డా:గిరీష ఆరోగ్య పరీక్షలు చేసి మందులు మరియు సూచనలు తెలియజేశారు. రక్తము,మూత్రము పరీక్షల సహకారంతో హిమోగ్లోబిన్(హెచ్‌బి)ఆల్బిమిన్,అధిక రక్తపోటు,మధుమేహం మొదలగు ఆరోగ్య సమస్యల్ని నిర్ధారించి, అవసరమగు సూచనలిస్తూ మాంసకృత్తులు,తాజా ఆకు మరియు కాయగూరలతో పాటు కాల్షియమ్, విటమిన్లు,క్రొవ్వు పదార్థాలు లభ్యమయ్యే అదనపు పోషకాలు తీసుకోవాలని, కడుపునొప్పి, ఆయాసం, నీరసం, కాళ్ల వాపు,జ్వరం మొదలు లక్షణాల ఉన్నట్లయితే అతి ప్రమాధికారిగా భావించి నిరక్ష్యం వహించకుండా తక్షణం దగ్గరలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచిత చికిత్స, సలహాలకై సందర్శించాలని డా:శ్రీగిరీష తెలిపారు. వైద్యురాలు లక్ష్మీప్రసన్న సహాయ సహకారాలతో ఆరోగ్యపరిక్షల కోసం హాజరైన 26 మంది గర్భిణీ స్త్రీలకు పండ్లు,పాలు, బ్రెడ్లు పంపినిచేశారు. కార్యక్రమంలో డిప్యూటీ హెచ్ఇఓ కొండయ్య,ఏయన్ యం పాముస్నీసా,నాగవేణి, ప్రమీల,సిహెచ్ఓ కుముదా, ఆశా కార్యకర్తలు గర్భిణీస్త్రీలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల నైపుణ్యాభివృద్ధికి టీచ్ టూల్ శిక్షణ

రాయచోటి మార్చి 9 ప్రభాతవార్త

పాఠశాల విద్యలో ఉపాధ్యాయుల నైపుణ్యాభివృద్ధి కోసం టీచ్ టూల్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కే. సుబ్రహ్మణ్యం తెలిపారు. రెండవ విడతలో ఈనెల 6వ తేదీ నుండి డైట్‌లో అధ్యాపకులకు నిర్వహిస్తున్న ఆరు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతి గది బోధనను విద్యార్థి కేంద్రితంగా మార్చేందుకు టీచ్ టూల్ ఉపయోగకరమని అన్నారు. బోధనా ప్రక్రియలో తరగతి గది పరిశీలన, పర్యవేక్షణ కీలకమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో అమలు చేస్తే విద్యార్థుల అభ్యసన ఫలితాలు మెరుగుపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోర్సు కోఆర్డినేటర్ మడితాటి నరసింహారెడ్డి, డైట్ అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 9,ప్రభాతవార్త

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యురాలు కొవ్వూరు జయమ్మ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు అమరాపురం జ్యోతిర్మయి లకు ఉత్తమ మహిళా పురస్కారాలు అందజేసి సగౌరవంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ భారతి రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి లు మాట్లాడుతూ కొవ్వూరు జయమ్మ రెండు దఫాలు ప్రొద్దుటూరు మున్సిపల్ కౌన్సిలర్‌గా ప్రజాసేవలో తరించారని ప్రొద్దుటూరు రెడ్డి సేవా సంఘం మహిళా అధ్యక్షురాలుగా విశేషమైన సేవలు అందించారని 20 సంవత్సరాలు పైగా ఇన్నర్ వీల్ క్లబ్ ప్రొద్దుటూరు సభ్యురాలుగా కొనసాగుతూ అటు సామాజిక ఇటు ఆధ్యాత్మిక సేవలే కాకుండా భర్త కొవ్వూరు రమేష్ రెడ్డి చేసే విభిన్న రంగాలలో విశిష్ట సేవలకు సంపూర్ణ సహకారమందిస్తూ ఉత్తమ ఇల్లాలుగా నాయకురాలుగా ఆదర్శనీయంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రొటేరియన్ కొవ్వూరు రమేష్ రెడ్డి రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి వైస్ ప్రెసిడెంట్ శ్రీధర శర్మ సెక్రటరీ షేక్ బాబా ట్రెజరర్ దొంతు బాలాజీ కొవ్వూరు రవికుమార్ రెడ్డి డాక్టర్ జి రాజా రామ్మోహన్ రెడ్డి గుర్రం రామకృష్ణ వీ రవికుమార్ కొవ్వూరు సూఎస్ రెడ్డి కొవ్వూరు నివాన్ రెడ్డి గండ్లూరు నాగరాజ శర్మ గూడూరు బాలుడు సిబిఐటి నోవా రోటరాక్ట్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ రెడ్డి సభ్యులు కుల్లాయి స్వామి జేమ్స్ శ్రీకాంత్ విష్ణు కార్తీక్ ప్రణీత్ పాల్గొన్నారు.

చదువుతోనే మహిళా సాధికారత సాధ్యం..

యర్రగుంట్ల మార్చి 9 ప్రభాతవార్త:

చదువుతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని, అందుకే మగ పిల్లలు, ఆడ పిల్లలు అనే తేడా చూపకుండా పిల్లలు అందరికీ నాణ్యమైన విద్యను అందించేందుకు తల్లులు కృషి చేయాలని యర్రగుంట్ల ముద్దనూరు రోడ్డులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి అన్నారు. సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని మహిళ ఉపాధ్యాయులు, ఆయాలు, వంట మహిళలకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తోటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన పోలి సుబ్బారెడ్డి

రాజంపేట,మార్చి 9 ప్రభాతవార్త:

రాజంపేట సీనియర్ నేత పోలి వెంకటసుబ్బారెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిశారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులు మంజూరు చేయాలని సీఎం కు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా పలు సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రం అందజేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అంకితభావంతో పనిచేయాలని సీఎం సూచించినట్లు తెలిసింది.సమస్యలు పరిష్కారానికి సీఎం సానుకూలంగా స్పందించారని పోలిసుబ్బారెడ్డి తెలిపారు.

పవర్‌లిఫ్టింగ్‌లో రజత పతకం

వేంపల్లె:మార్చి 09(ప్రభాత వార్త)

బెంగుళూరులో జరిగిన దక్షిణ భారత పవర్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో బాబురావు రజిత పతాకం సాధించాడు. స్థానిక శ్రీనివాస పాఠశాలలో ఫిజిక్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బాబురావు కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో జరిగిన పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు హాజరైనాడు. 59 కిలోల బరువు విభాగంలో పాల్గొన్న ఫిజిక్స్ ఉపాధ్యాయుడు బాబురావు స్క్వాట్‌లో 212.5 కిలోలు, బెంచ్ ప్రెస్‌లో 90 కిలోలు, డెడ్‌లిఫ్ట్‌లో 185 కిలోలు ఎత్తడం జరిగింది. మొత్తం 487.5 కిలోల బరువుతో ద్వితీయ స్థానాన్ని దక్కించుకొని రజత పతకాన్ని కైవసం చేసుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ కేశవులు మాట్లాడుతూ దృఢసంకల్పం, పట్టుదలతో బాబురావు ఈ విజయాన్ని సాధించడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో జరిగే పోటీల్లో కూడా మరిన్ని విజయాలు సాధించాలని కోరారు.

పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లపై చర్యలు తప్పవు

బద్వేలు, మార్చి 9, ప్రభాతవార్త

బద్వేల్ పురపాలక సంఘం పరిధిలో అభివృద్ధి పనులకు టెండర్లు దక్కించుకుని కూడా పనులు ప్రారంభించడంలో ఆలస్యం చేస్తున్న కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని పురపాలక సంఘం కమిషనర్ హెచ్చరించారు. సోమవారం పురపాలక కార్యాలయంలో కాంట్రాక్టర్లు మరియు ఇంజనీరింగ్ సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణ అభివృద్ధి విషయంలో ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. టెండర్లు దక్కించుకుని ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత కూడా పనులు ప్రారంభించని కాంట్రాక్టర్ల డిపాజిట్ మొత్తాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం జప్తు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. అలాగే నిబంధనల ప్రకారం పనులు ప్రారంభించని కాంట్రాక్టులను రద్దు చేసి, ఆ పనులకు వెంటనే తిరిగి టెండర్లు పిలవాలని సూచించారు. దీనివల్ల కలిగే అదనపు వ్యయాన్ని సంబంధిత కాంట్రాక్టర్ల నుంచే వసూలు చేస్తామని తెలిపారు. ప్రజలకు అసౌకర్యం కలిగే విధంగా పనులను కావాలని ఆలస్యం చేసే కాంట్రాక్టర్లు, సంస్థలను బ్లాక్ జాబితాలో చేర్చేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. అటువంటి వారు భవిష్యత్తులో ఎక్కడా టెండర్లలో పాల్గొనే అవకాశముండదని స్పష్టం చేశారు. అలాగేటెండర్ షెడ్యూల్‌లో పేర్కొన్న గడువులో పనులు పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని కమిషనర్ ఆదేశించారు. పనుల పర్యవేక్షణలో లోపాలు ఉంటే సంబంధిత అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బద్వేల్ పట్టణ సుందరీకరణ మరియు మౌలిక సదుపాయాల కల్పనకు పురపాలక సంఘం ప్రాధాన్యత ఇస్తోందని, నిధులు మంజూరైనప్పటికీ పనులు ప్రారంభించకపోవడం పట్టణ అభివృద్ధికి ఆటంకమని కమిషనర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో పురపాలక ఇంజనీరు సుమన్ రెడ్డి మరియు పలువురు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.